మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :184 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 6-10-2026 పేజీలు 15 వేల 5/-

రామప్పను కాపాడుకునేందుకు
ఉద్యమిస్తాం

చారిత్రక సంపదను కూల్చే కుట్రలను అడ్డుకుంటాం: కేటీఆర్



హైదరాబాద్, అక్టోబరు 5 మీడియా టుడే

యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సమీపంలో ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రామప్పను కాపాడుకునేందుకు భారీ ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని సోమవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్రంలో భూముల దోపిడీ ముగిసిందన్నట్లుగా, ఇప్పుడు ప్రభుత్వం కన్ను ఖనిజ సంపదపై పడిందని మండిపడ్డారు. చారిత్రక కట్టడాలను దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్‌కాస్ట్ బొగ్గుగని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడటం దారుణమన్నారు. మీటర్లకొద్దీ లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళా వైభవానికి ప్రతీకైన రామప్ప దేవాలయంతో పాటు రామప్ప చెరువు మనుగడకు ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

కాళేశ్వరం మరమ్మతులు
త్వరగా చేపట్టండి

బ్యారేజీల ఎగువ, దిగువ భాగాల్లో డయాఫ్రం వాల్‌లు నిర్మించాలి

ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి జలాలు

నీటిపారుదల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్, అక్టోబరు 5 మీడియా టుడే

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నిర్ణీత వ్యవధిలోగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి నీటిపారుదలశాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం బ్యారేజీల పునాదుల కింద భారీగా ఇసుక మైనింగ్ జరిగిందని, నిర్మాణ సమయంలో డిజైన్‌కు విరుద్ధంగా సీకెంట్ పైల్స్‌ను వినియోగించారని, వీటి అమరిక సరిగ్గా లేనందువల్ల బ్యారేజీల పునాదులు దెబ్బతిన్నాయని అధికారులు సీఎంకు నివేదించారు. మూడు బ్యారేజీలను పునరుద్ధరించి, మళ్లీ వినియోగంలోకి తేవాలంటే విధిగా బ్యారేజీల ఎగువ (అప్‌స్ట్రీమ్), దిగువ (డౌన్ స్ట్రీమ్)లలో డయాఫ్రం వాల్ కట్టాల్సి ఉంటుందని తెలిపారు. దాంతో పాటు బ్యారేజీల గేట్ల నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ ఉధృత్తిని తట్టుకోవడానికి వీలుగా నీళ్లు పడే ప్రదేశం (స్టిల్లింగ్ బేసిన్)ను కూడా విస్తరించాల్సి ఉంటుందని వివరించారు. 2019లో బ్యారేజీల నిర్మాణం పూర్తి కాగా... ఆ తర్వాత ఏటా వరదలకు గేట్లు ఎత్తినప్పుడు డౌన్‌స్ట్రీమ్‌లోని రక్షణ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయని, టెయిల్‌పాండ్ ఉంటే బ్యారేజీల గేట్ల నుంచి వరదలోని శక్తిని నిర్వీర్యం చేసే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అధికారుల వివరణ విన్న సీఎం.. బ్యారేజీల మరమ్మతుల డిజైన్‌లకు తుదిరూపు ఇచ్చి... కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)లోని ఓవర్ సైట్ కమిటీ మధింపు అనంతరం పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో డయాఫ్రం వాల్‌లు నిర్మించాలని, స్టిల్లింగ్ బేసిన్‌ను కూడా పెంచాలని సూచించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఏ?ఫఆర్)పై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీలపై సీడబ్ల్యూసీ అధికారులతో సమావేశం అనంతరం.. వారు కోరిన కీలక వివరాలన్నీ సీడబ్ల్యూసీకి, మహారాష్ట్ర అధికారులకు పంపించినట్లు అధికారులు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ పథకం డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించినప్పుడే ఈ విషయాన్ని పొందుపరచడం జరిగిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి పథకం పరిధిలో అవసరాలు తీర్చుతూనే డిండికినీటిని తరలించాలని ఆదేశించారు. డిండిలో కెనాల్, ఇతర కాంపోనెంట్లు కొలిక్కి వచ్చినప్పటికీ హెడ్ రెగ్యులేటరీ విషయంలో సందిగ్ధత ఉందని అధికారులు చెప్పగా.. ఏదుల నుంచే డిండికి నీటిని తరలించాలని సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణలోని కీలక ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్-విజయవాడ హైవే విస్తరణ,

ఆర్ఆర్ఆర్ ఉత్తర-దక్షిణ భాగాలపై చర్చ



హైదరాబాద్, అక్టోబరు 05: మీడియా టుడే

తెలంగాణలోని పలు కీలక ప్రాజెక్టులకు సహక రించాలని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని సోమ వారం రాష్ట్ర మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఆయా ప్రాజెకు ్టలకు కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల మంజూరు, జాతీయ రహదారుల అభివృద్ధి అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. గుజరాత్‌లోని నర్మదా జిల్లా ఎక్తా నగర్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న చింతన్ శివిర్-2026 రెండు రోజుల కార్యక్రమానికి తెలంగాణ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. మొదటిరోజు సమావేశంలో పలు రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టుల్లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం వంటి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో.. మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం రోడ్ల ఇన్‌ఫ్రాపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని కోరారు. హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్-65)రోడ్డులో ఇప్పటికే ఎల్బీనగర్-మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్డతో సహా 6o2 లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని, మిగిలిన రహదారి విస్తరణను కూడా త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ రహదారిపై ప్రయాణించే వాహనాల సంఖ్య 1.20 లక్షలకు పైగా చేరుకుందని, అనేక చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని వివరించారు.

యుద్ధం వచ్చినప్పుడే
మాట్లాడతాం!

హద్దులు దాటితే మన నోరు కట్టలు తెగుతుంది: పవన్ కల్యాణ్

కూటమి ప్రభుత్వం ఉన్నది ఓట్ల కోసం కాదు.. ప్రజల బాగు కోసం!

గొడవలు, కొట్లాటలు, గొడ్డలిపోట్లు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్దాం

'జలధార'తో పులివెందులకూ స్వచ్ఛమైన నీరు: డిప్యూటీ సీఎం



కడప, అక్టోబరు 5: మీడియా టుడే

'ఎన్నికల సమయంలో నా స్పీచ్‌లు వేరేలా ఉంటాయి.. యుద్ధం వచ్చినప్పుడే కదా మాట్లాడతాం. హద్దులు దాటినప్పుడు కదా.. మన నోరు, మన గొంతు కట్టలు తెగుతుంది. అలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు నేనెలా మాట్లాడతానో మీకు తెలుసు! అయితే ఇది శాంతి సమయం.. ప్రజల అభివృద్ధి చూడాల్సిన సమయం. రాయలసీమ అభివృద్ధికి కావలసినట్లుగా మాట్లాడుతున్నాను. గొడవలు, కొట్లాటలు లేకుండా, గొడ్డలిపోట్లు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్దాం' అని ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పిలుపిచ్చారు. ఓట్ల కోసం కాదు.. ప్రజల బాగు కోసం, సంతోషం కోసం, భావితరాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సోమవారం ప్రొద్దుటూరులో జలజీవన్ మిషన్‌లో భాగంగా 'అమరజీవి జలధార' పనులకు శ్రీకారం చుట్టిన ఆయన.. సభలో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రూ.30,156 కోట్ల నిధులతో 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. 50,317 పనుల ద్వారా 24,601 జనావాసాల్లో 61.60 లక్షల కొళాయిల సామర్థ్యం పెంచి.. వాటిని స్థిరీకరించడంతో పాటు మరో 27.36 లక్షల కొత్త కొళాయి కనెక్షన్లను అందిస్తామని తెలిపారు. పవన్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ఉన్నత లక్ష్యంతో ప్రధాని మోదీ ప్రారంభించిన 'హర్ ఘర్ జల జీవన్ మిషన్'కు నాటి వైసీపీ ప్రభుత్వం తగిన ప్రాధాన్యమివ్వలేదు. ప్రధాని చెప్పినా వినలేదు. ఆంధ్ర రాష్ట్రం 1953లో ఏర్పడినప్పటి నుంచి 2024 వరకు రాష్ట్రంలో ప్రతిరోజూ 816 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, 1072 ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు (ఓహెచ్‌బీఆర్)/గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(జీఎల్‌బీఆర్)లు, 28,086 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 1.18 లక్షల కిలోమీటర్ల పైప్‌లైన్లు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటికి అదనంగా.. 1046 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, 497 ఓహెచ్‌బీఆర్, 13,075 ఓహెచ్ఎ?సఆర్, 77 కిలోమీటర్ల పైప్‌లైన్ కేవలం ఐదేళ్లలో ఏర్పాటు చేస్తాం. 50,283 సింగిల్ విలేజ్ స్కీం, రెట్రో ఫిట్టింగ్ పనులకు రూ.9 వేల కోట్లు, మల్టీ విలేజ్ స్కీమ్స్‌కు రూ.19,500 కోట్లు, నీటి నాణ్యత పర్యవేక్షణ కోసం రూ.1624 కోట్లు కేటాయించాం. తాగునీటి పథకాలకు ఫిల్టర్ బెడ్స్ చాలా కీలకం. గత ప్రభుత్వంలో నీటి నిర్వహణ సక్రమంగా జరక్కపోవడంతో చాలా ఫిల్టర్ బెడ్స్ దెబ్బతిన్నాయి. ఇప్పటి వరకు రూ.35 కోట్లు ఖర్చు చేసి 340 పునరుద్ధరించాం.. ఇంకా 552 ఫిల్టర్ బెడ్స్‌ను రూ.88 కోట్లతో పునరుద్ధరించబోతున్నాం. గత ప్రభుత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తాళ్లమాపురం గ్రామ ప్రజలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొన్నారు. ఇందుకు కూటమికి, ప్రత్యేకించి జనసేనకు మద్దతుదారులు ఉండడమే కారణం. దాదాపు 6 వేల మంది ప్రజల సమస్యలపై వినతిపత్రం ఇస్తే గత ఎమ్మెల్యే దానిని నలిపేసి పక్కనపడేశారు. ఆనాటి తాళ్లమాపురం పంచాయతీ ప్రజలు ఎదుర్కొన్న వివక్షను నాకు తెలియజేశారు. ఈ గ్రామానికి దాదాపు రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు, రూ.2 కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులు మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉపాధి పనులు, జేజేఎం పనులు చేపట్టిన చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుంచే వివక్షకు తావులేకుండా సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నాం. గతంలో కడపకు వచ్చిన సమయంలో మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలకు స్మార్ట్‌కిచెన్ ఏర్పాటుకు రూ.10 లక్షలు కేటాయించాను. అది ఈ రోజున చాలా సక్సెసయింది. నీతి ఆయోగ్ దానిని బ్లూప్రింట్ ఆఫ్ ఇండియాగా డిక్లేర్ చేసింది. ముఖ్యమంత్రి కడప జిల్లా అంతా విస్తరింపజేశారు. అందుకు ఆయనకు, విద్యా మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు. కలెక్టర్ శ్రీధర్‌కు ప్రత్యేక అభినందనలు." అని పవన్ వ్యాఖ్యానించారు.

ఓటుకు నోటు కేసులో
నా వాదనలూ వినండి

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

తదుపరి విచారణ 10 రోజుల తర్వాతకు వాయిదా




న్యూఢిల్లీ, అక్టోబరు 5: మీడియా టుడే

ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం జరిగిం ది. ఈ అంశంలో బాధితుడిగా, ఫిర్యాదు దారు డిగా ఉన్న తన వాదనలను కూడా వినాలని కోరుతూ నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే ఎన్. స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఓటుకు నోటు కేసును ఎన్నికల చట్టాల నియామావళి కింద కాకుండా అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేశారని, కాబట్టి ఆ కేసు చెల్లదని 2021, జూలై 22న రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (క్రిమినల్) దాఖలు చేశారు. ఈ కేసులో తన పేరునూ తొలగించాలని కోరుతూ 2021, ఏప్రిల్ 13న సండ్ర వెంకట వీరయ్య సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ రెండు పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ క్రమంలోనే సోమవారం మరోసారి ఈ పిటిషన్లు సీజేఐ, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. కోర్టులో విచారణ ప్రారంభమైన వెంటనే.. స్టీఫెన్‌సన్ తరఫున న్యాయవాది ఓ ఇంప్లీడ్ పిటిషన్‌ను ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం.. అందుకు అనుమతిస్తూ కేసు తదుపరి విచారణను 10 రోజుల తర్వాతకు వాయిదా వేసింది.

హైదరాబాద్‌లో బెంగాలీల
సమావేశం పెట్టండి.. వస్తా

ఎంపీ ఈటలతో బెంగాల్ సీఎం సువేందు అధికారి

హైదరాబాద్, అక్టోబరు 5: మీడియా టుడే



'తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలన్నది నా ఆకాంక్ష. ఇందుకోసం నా వంతు సహకారం అందిస్తా. హైదరాబాద్‌లో బెంగాలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి.. నేను కూడా వస్తా..' అని బెంగాల్ సీఎం సువేందు అధికారి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సూచించారు. బెంగాల్ పర్యటనలో ఉన్న ఎంపీ ఈటల.. సోమవారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లో బెంగాలీలు సుమారు 6 లక్షల మంది ఉన్నారని, వారిలో మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోనే ఎక్కువ మంది ఉన్నారని ఈ సందర్భంగా సువేందు అన్నారు. అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సువేందుకు ఈటల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన, కాళీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

యెమెన్‌లో భీకర యుద్ధం

కీలక పట్టణం తుర్బాను స్వాధీనం చేసుకున్న హూతీలు

దేశంలో మూడో పెద్ద నగరం తెయిజ్ ముట్టడి

హూతీలను నిలువరించేందుకు 100యుద్ధ విమానాలతో సౌదీ ఆపరేషన్

ఆపరేషన్ డాన్ ఆఫ్ యెమెన్ పేరుతో యెమెన్ ప్రభుత్వం సైనిక చర్య

1,747 మంది హూతీ రెబల్స్‌ను చంపేశామని ప్రకటన

ఎడెన్, అక్టోబరు 5: మీడియా టుడే

యెమెన్‌లో ఇరాన్ మద్దతున్న హూతీ తిరుగుబాటుదారులకు అంతర్జాతీయ గుర్తింపు ఉన్న ప్రభుత్వానికి మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. హూతీలను అణిచివేసేందుకు ఈ యుద్ధంలోకి సౌదీ అరేబియా కూడా ప్రవేశించటంతో పోరాటం భీకరంగా సాగుతోంది. ఇటీవల దూకుడు పెంచిన హూతీలు వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన తుర్బా పట్టణాన్ని ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే పశ్చిమ తీరప్రాంతం మొత్తాన్ని ఆక్రమించిన వీరు.. ప్రభుత్వానికి ప్రధాన పరిపాలనా కేంద్రంగా ఉన్న ఎడెన్ నగరంపై దృష్టి సారించారు. అందులో భాగంగానే తుర్బా పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ బలగాలకు ప్రధాన స్థావరమైన దేశంలోనే మూడో అతిపెద్ద నగరం తెయిజ్‌ను ఎడెన్ నగరంతో కలిపే రహదారిపై ఈ తుర్బా పట్టణం ఉంది. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంతో ప్రభుత్వ బలగాలు ఎడెన్ నుంచి తెయిజ్‌కు, ఇటు నుంచి ఎడెన్‌కు వేగంగా కదలకుండా హూతీలు నిరోధించగలుగుతున్నారు. తెయిజ్ నగరాన్ని కూడా హూతీలు చుట్టుముట్టినట్లు తెలిసింది. ఆ నగరం చుట్టూ ఉన్న గ్రామాలను తిరుగుబాటుదారులు స్వాధీనం చేసుకున్నారు. హూతీలు తుర్బా పట్టణాన్ని స్వాధీనం చేసుకున్న కొద్దిసేపటికే వారిపై ఆపరేషన్ డాన్ ఆఫ్ యెమెన్ పేరుతో భారీ సైనిక చర్య చేపడుతున్నట్లు ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ప్రెసిడెన్షియల్ లీడర్‌షిప్ కౌన్సిల్ అధిపతి రషద్ అల్ అలిమీ ప్రకటించారు. ఈ సైనిక చర్యకు తాము పూర్తి మద్దతు



ఇస్తామని సౌదీ అరేబియా ప్రకటించింది. దాదాపు 100 యుద్ధ విమానాలతో హూతీలపై సౌదీ మిలిటరీ విరుచుకుపడింది. హూతీలపై 1,122 లక్షిత దాడులు చేసినట్లు యెమెన్ ప్రభుత్వం తెలిపింది. ఈ దాడుల్లో 1,747 మంది తిరుగుబాటుదారులు చనిపోయినట్లు వెల్లడించింది. హూతీల రాకెట్ దాడుల్లో సౌదీలోని అత్యంత కీలకమైన ఈస్ట్ వెస్ట్ చమురు పైప్‌లైన్ దెబ్బ తినటంతో సరఫరాను నిలిపేశారు. హూతీలతో పోరు నేపథ్యంలో సౌదీలోని రియాద్‌లో మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ ప్రకారం సోమవారం అత్యవసర భేటీ నిర్వహించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. మక్కా భద్రతా కూటమిలో సౌదీ, పాక్, తుర్కియే దేశాలున్నాయి. కాగా, అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన బాబ్ ఎల్ మండెబ్ జలసంధిపై హూతీలు ఇటీవల పట్టు పెంచుకున్న సంగతి తెలిసిందే.

ఇరాన్ మహిళలకు సైనిక శిక్షణ

అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమదేశంలోని మహిళలకు కూడా సైనిక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. టెహ్రాన్‌లో ఎంపిక చేసిన మహిళలకు ఆదివారం నుంచి సైనిక శిక్షణ ప్రారంభమైందని ఆ దేశ మీడియా వెల్లడించింది. ఇస్లామిక్ పాలకుల చేతిలో ఉన్న ఇరాన్‌లో మహిళలపై కఠిన ఆంక్షలు ఉంటాయి. ఈ ఆంక్షలను వ్యతిరేకిస్తూ గతంలో ఆ దేశ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించారు. ఇప్పుడే ప్రభుత్వమే వారికి తుపాకులు వాడటంలో శిక్షణ ఇస్తుండం విశేషం.

గట్టుపల్లిలో ఘనంగా హజరత్ సయ్యదినా మహబూబ్ సుభానీ ఉర్స్ ఉత్సవాలు

ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక దువా



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 05 న్యూస్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో హజరత్ సయ్యదినా మహబూబ్ సుభానీ రహమతుల్లా అలై ఉర్స్-ఏ-షరీఫ్ గ్రంధోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం గ్రామ జామా మజీద్ ఇమామ్ హాఫిజ్ సయ్యద్ అహ్మద్ అలీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గాకు గ్రంథం, గిలాఫ్ చద్దర్, పుష్పాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, పిల్లా పాపలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక దువా నిర్వహించారు.ఈ ఉర్స్ ఉత్సవాల్లో గట్టుపల్లి గ్రామ దర్గా సేవకుడు ఎం.డి. మొహమ్మద్, గ్రామ పెద్దలు మహమ్మద్ హయ్యూం, మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ సాబీర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్, సభ్యులు మొహమ్మద్ వాజిద్, గట్టుపల్లి గ్రామ మజీద్ ఇమామ్ హాఫిజ్ షేక్ ఆరిఫ్, మహేశ్వరం గ్రామ జామా మజీద్ మౌజన్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి, చోటి మజీద్ మౌజన్ సయ్యద్ షబాజ్ అలీ, మహేశ్వరం గ్రామ యువకులు మొహమ్మద్ సాజిద్, మొహమ్మద్ రజాక్ ఖురేషి, షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.ఉర్స్ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఓబీసీ హక్కుల సాధనకు 'సింహగర్జన'

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 05 న్యూస్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్--గొల్లపల్లి రోడ్డులో టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓబీసీ సింహగర్జన' భారీ బహిరంగ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు .ఓబీసీ వర్గాల హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యం పెంపుతో పాటు వారి సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఓబీసీ కుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా సభకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి. హనుమంతరావు, ఎంపీ మల్లు రవి తదితరులు హాజరయ్యారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సభలో పాల్గొన్నారు.నాయకుల ఉత్సాహభరిత ప్రసంగాలతో సభా ప్రాంగణం మార్మోగింది. ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సభ ఓబీసీ వర్గాల్లోనూ, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లోనూ నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.సభ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన నియోజకవర్గ ఇంచార్జీలు, వివిధ మండలాలు, డివిజన్ల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలకు డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బడుగు, బలహీన వర్గాలు, ఓబీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి హక్కులు మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఓబీసీలకు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా మరింత ప్రాధాన్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

బంజారా బస్తీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

డ్రైనేజీ, మంచినీరు, పారిశుద్ధ్యంపై అధికారులకు తక్షణ చర్యల ఆదేశాలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 05 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్--1 పరిధిలోని బంజారా బస్తీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించి స్థానిక సమస్యలను స్వయంగా పరిశీలించారు.బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారులు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలతో నేరుగా మాట్లాడి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్యల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు, మంచినీటి సరఫరాకు సంబంధించిన సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణలో ఉన్న లోపాలను ప్రజలు వివరించారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఓపికగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడి, బస్తీలో నెలకొన్న సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్రైనేజీ, మంచినీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.బస్తీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికే తాను నేరుగా ప్రాంతాల్లో పర్యటిస్తున్నానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్యే పర్యటనతో తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశాభావాన్ని స్థానిక ప్రజలు వ్యక్తం చేశారు. తమ ప్రాంతానికి వచ్చి సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో ఎన్టీఆర్ నగర్ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిఆర్సి వెంటనే ప్రకటించాలి

సిపిఎస్ ని రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలి

సైదాపూర్ సభ్యత్వ నమోదులో తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు

"తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా కరీంనగర్"



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 5

సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తి, గొడిశాల, బొమ్మకల్, రాయికల్, పెర్కపల్లి, ఆకునూరు,వెంకటేశ్వర్లపల్లి,గొల్లగూడెం, దుద్దినపల్లి, ఎక్లాస్పూర్, సోమారం వెన్నంపల్లి తదితర గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులతో ప్రభుత్వం జరిపిన చర్చలలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని 53% ఫిట్మెంట్తో ప్రకటించాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలని, డీఏస్సీ 2003 ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ఆదర్శ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వారి వేతనాలను 010 పద్దు కింద చెల్లించాలని, అకడమిక్ కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయినులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదులో తపస్ సైదాపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓదెల శివకుమార్, ధ్యావనపల్లి శ్రీకాంత్ రావు, కరీంనగర్ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు బిజిలి దేవేందర్, టీ సంపత్,నల్లా మారుతి, ఆర్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరావు, యాలాల నరసింగం, కుమ్మరి కుంట సుధాకర్, చెట్ల శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, శ్రీధర్, గూడెపు కుమార్,పి శ్రీనివాస్, వీరారెడ్డి, సత్యనారాయణరెడ్డి, జయ గోపాల్ సింగ్ జ్యోతి, సత్తెమ్మ, పద్మ, జయప్రద,దీపిక లతోపాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సభ్యత్వం స్వీకరించడం జరిగింది.

ఈర్ష ద్వేషాలతో అభివృద్ధి అడ్డుకోకూడదు

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ -విద్య వైద్యం ద్వారానే అభివృద్ధి సాధ్యం

మోరం అమ్ముకోవాల్సిన కర్మ నాకు పట్టలేదు -అల్లిపూర్ పిఎసిఎస్ అభివృద్ధి వైపు తీసుకెళ్తా

యువత నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి



జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 5

రాయికల్ మండలం అల్లిపూర్ పిఎసిఎస్ చైర్మన్గా తంగేళ్ల రమేష్ ప్రమాణ స్వీకారం... చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూఅభివృద్ధి అనేది విద్య వైద్యం పై ఆధారపడి ఉంటుంది. జగిత్యాల లో మెడికల్ కళాశాల నిర్మించాను అప్పుడు విమర్శించారు. ఇప్పుడు అంతర్గంలో పబ్లిక్ స్కూల్, తాటి పెల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు . బీసీ ఎస్టీ ఎస్టీ మరియు పేద అగ్రవర్ణాల మైనార్టీలు తదితర విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని నా ధ్యేయం.. అందుకొరకు ఎలాంటి విమర్శలు అయినా ఎదుర్కొంటాతాటిపెల్లి నుండి మొరపెలి మధ్య 12 ఎకరాల విస్తీర్ణం లో 2650విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నాం..ఆరు కోట్లకు మొర్తం అమ్ముకోవాల్సిన అవసరం నాకేంటి..కొంతమంది పెద్ద మనుషులు మోతె, నల్లగుట్ట వద్ద కంకర, మొర్రం అమ్ముకున్నారు..తెలంగాణ పబ్లిక్ స్కూల్ అంతర్గం లో మంజూరు చేస్తే అక్కడ నాకు భూములు ఉన్నాయి అని బద్నాం చేస్తున్నారు...అల్లిపూర్ పిఎసిఎస్ చైర్మెన్ రమేష్ ఆధ్వర్యంలో జగిత్యాల, రాయికల్ పి ఎ సి ఎస్ ముందుకు వెళ్లాలి...5000 రైస్ మిల్లు లు రాష్ట్ర వ్యాప్తంగా ఉంటే అందులో కేవలం 500 రైస్ మిల్లు ల విషయంలో మాత్రమే కేసు లు నమోదు చేసి ప్రశ్నిస్తున్నారు..

నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.. తంగేల రమేష్..

అల్లిపూర్ పిఎసిఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తంగేళ్ల రమేష్ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు.. రెండు పర్యాయాలు చైర్మన్గా అవుదాం అనుకున్నాం కానీ కాలేకపోయాను. ఈసారి ఎమ్మెల్యే సహకరించారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిరైతు సమస్యలు పరిష్కరించేందుకు నా వంతుగా కృషి చేస్తాను. యువత నూతన వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవాలి, అల్లిపూర్ పిఎసిఎస్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తా..సంఘం అంటేనే సంఘటితంగా ఉండడం. సంఘం ద్వారా నా నా వంతు బాధ్యతగా. రైతు ప్రయోజనాలు కాపాడుతా.. రుణాలు ఇప్పించడం కానీ వాటిని తిరిగి సంఘానికి కట్టించడం కానీ, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న వారి వెన్నంటే ఉండి వ్యవసాయం పరంగానే కాకుండా ఇతర సమస్యలు ఏమున్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు..

నేలకొండపల్లిలోనిసాంఘికసంక్షేమబాలికలగురుకులపాఠశాల లో వైద్య శిబిరం

వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్

నేలకొండపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో ఎలుక కాటుతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి వారికి అవసరమైన టీకాలను వేశారు. విద్యార్థినీ విద్యార్థులకు చిరు వ్యాధులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సున కల్పించారు.ఈ శిబిరంలో జ్వరముఇతర సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి మందులు పంపిణీ చేశారు.కౌమార దశలో ఉన్నవిద్యార్థిని విద్యార్థులకు రక్తహీనత పట్ల అవగాహన మరియు పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి వివరించారు.అదేవిధంగా ఎలుక కాటుకు గురైన విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యవంతంగానే ఉన్నారని ఎటువంటి సమస్య లేదని డాక్టర్ అర్జున్ గౌతమ్ చెప్పారు.ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్త రాణి ఆశా కార్యకర్త మరియు సిబ్బంది పాల్గొన్నారు

మట్టే ప్రసన్న కుమార్‌కు కీలక బాధ్యత



కూకట్‌పల్లి, అక్టోబర్ 05, (మీడియా టుడే ప్రతినిధి)

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నూతన పోస్టులు విడుదలయ్యాయి. ఇందులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ నియమితులయ్యారు.కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమదుర్గా భవన్‌లో ఆయన నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ నూతనంగా నియమితులైన మట్టే ప్రసన్న కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని బండి రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

మెజిస్టిక్ హిల్స్ వద్ద యాక్సిస్ బ్యాంక్ ప్రారంభం



కూకట్‌పల్లి,అక్టోబర్ 05,(మీడియా టుడే ప్రతినిధి)

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని మెజిస్టిక్ హిల్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంక్ శాఖను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.


అమెరికా నుంచి సుప్రియ మృతదేహం రప్పించేందుకు ఎంపీ రఘురాం రెడ్డి చొరవ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ

కేంద్ర విదేశాంగ శాఖ,అమెరికాలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులతో సంప్రదింపులు

మృతురాలి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ఓదార్పు







మీడియా టుడే ఖమ్మం (అర్జున్)

ఖమ్మం : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని సింహాద్రినగర్‌కు చెందిన సుప్రియ మృతి చెందడం పట్ల ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సుప్రియ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని..ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహకారం అందేలా చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (పీఓఈ) ఉన్నతాధికారులతో మాట్లాడారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయ అధికారులకు సమాచారం అందించారు.కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,అమెరికాలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి..సుప్రియ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కుటుంబ సభ్యులకు ఫోన్‌లో పరామర్శింహాద్రినగర్‌లో నివాసం ఉంటున్న సుప్రియ తల్లిదండ్రులతో ఎంపీ రఘురాం రెడ్డి సోమవారం ఫోన్‌లో మాట్లాడారు.జరిగిన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. సుప్రియ మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తీసుకొచ్చేందుకు తన వంతు అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

కార్మికుల ఐక్యతే బలం: బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్05, (మీడియా టుడే ప్రతినిధి)

ఁవీఖ(ఱూ) ×చీఖజ బలపరిచిన ఁబొఖ, ఁబొఖీ యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని, యూనియన్లను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిశీలన




కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్‌లోని రోడ్ నంబర్ 1, 5 ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం పర్యటించారు. తాగునీటి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకు రావడంతో స్వయంగా పరిశీలించారు .పస్తుతం ఉన్న పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు అవసరమైన అదనపు ఏర్పాట్లు చేపట్టి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గౌడ్, వలవల నాయుడు, అధికారులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ట్రాక్టర్ వెనుక భాగాన్ని బైక్ ఢీకొట్టి ఇద్దరు యువకులు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే

సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ పట్టణంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని హనుమకొండ రోడ్డులో హుస్నాబాద్ మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ ట్రాక్టర్ చెత్తను సేకరిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన బైక్ ట్రాక్టర్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన దద్దునూరి శ్రీకాంత్, బైరి నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు దద్దులూరి శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, ఎస్సై లక్ష్మారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటి పరీక్షల పట్ల అవగాహన సదస్సు

లక్ష్యాన్ని ఎన్నుకొని ప్రణాళిక బద్ధంగా ఎవరైతే చదువుతారు వారే విజేత లు అవుతారు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 05: రామన్నపేట,ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో పోటీ పరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ అత్యంత పోటీ గల ఈ కాలంలో విద్యార్థులు ఎవరైతే ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతారో వారే విజేతలుగా రాణిస్తారని, మంచి భవిష్యత్తును కలిగి ఉంటారని అన్నారు. కెరీర్ గైడెన్స్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ చెనగోని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఈ కళాశాలలో పనిచేస్తున్నారని వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు లక్ష్యాన్ని సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు.పోటీ పరీక్షల్లో విజేతలుగా రాణించాలంటే ప్రతి సబ్జెక్టు పైన తగిన సాధికారత ఉన్నప్పుడే విజేతలవుతారని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్.రత్న మంజుల, అదేవిధంగా ఆయా విషయనిపుణులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం.అనిత,డాక్టర్ డి. కిషన్,జి నరేష్ ఆయా విషయాల గురించి మాట్లాడి విద్యార్థులకు పోటీ పరీక్షకుల పట్ల మరింత అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఆర్.రత్న మంజుల తో పాటు అధ్యాపకులు భ్రమర్,రాంబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫార్మేషన్ డే సందర్భంగా పూర్వాధ్యక్షులకు ఘన సన్మానం



కోదాడ, అక్టోబర్ 05(మీడియా టుడే)

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫార్మేషన్ డే సందర్భంగా వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ పూర్వాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు,చల్లా విజయశేఖర్,ఇమ్మడి సతీష్ బాబు, సేకు శ్రీనివాసరావు లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వాధ్యక్షులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో ఒక సంవత్సరం పాటు అధ్యక్షులుగా సేవలందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, తమ పదవీకాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఓరుగంటి పాండు,కార్యదర్శి ఉప్పల అశోక్, కోశాధికారి వెంపటి ప్రసాద్, రీజియన్ చైర్మన్ వంగవీటి నాగరాజు,ఐపీసీ వంగవీటి లోకేష్, జిల్లా సహాయ కోశాధికారి బండారు శ్రీనివాసరావు, ఆర్య వైశ్య నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, గరినే శ్రీధర్, ఓరుగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

ఖాళీగా ఉన్న పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి.

గ్రంథాలయంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై మెటీరియల్ పంపిణీ చేసిన ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్



కోదాడ, అక్టోబర్ 05(మీడియా టుడే)–:

నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న కొలువులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని గ్రంథాలయంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు యూనిక్, ఐరైజ్ ప్రముఖ ఇన్స్టిట్యూట్ కు సంబంధించిన మెటీరియల్ ను ఉచితంగా శ్రీకాంత్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనీ ప్రభుత్వాలకు తగిన గుణపాటాలు చెప్పిన సంగతి విధితమే ఈ ప్రభుత్వం కూడా అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ కొలువులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అలాంటి నిరుద్యోగులను ఓటు బ్యాంకుగా వాడుకొని వారిపై సవతి తల్లి ప్రేమ చూపించడం అది సరైనది కాదని అన్నారు. గ్రంథాలయంలో చదువుతున్న నిరుద్యోగ యువతకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వము, ప్రజాపతినిధులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల కిట్టు, ఉదయ్ యాదవ్, పందిటి నవీన్, రాజేష్, ప్రసన్నకుమార్, శ్రీ వాస్తవ్, నిరుద్యోగ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు నడిగూడెం గురుకుల విద్యార్థిని షేక్ జాస్మిన్ ఎంపిక



నడిగూడెం, అక్టోబర్ 05. మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వత్సల్య ఇంజినీరింగ్ కళాశాలలో ూ+ళీ× వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ ూ+ళీ× యూనిఫైడ్ నల్గొండ జిల్లా స్థాయి గట్కా పోటీలలో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థిని షేక్ జాస్మిన్ అండర్-14 బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో షేక్ జాస్మిన్ అద్భుత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల నడిగూడెం గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందనలుఈ సందర్భంగా నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థిని షేక్ జాస్మిన్ గట్కా క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. జాస్మిన్ క్రీడా ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే జాస్మిన్‌కు క్రమశిక్షణతో శిక్షణ అందించి రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేసిన మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తూ, గట్కా వంటి క్రీడల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు.షేక్ జాస్మిన్ రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి నడిగూడెం గురుకుల పాఠశాలకు, నడిగూడెం మండలానికి మరియు సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

భుజం నుంచి ఛాతీలోకి వ్యాపించిన భారీ కణితి తొలగింపు

ఎనిమిది గంటల పాటు శస్త్రచికిత్స విజయవంతం - కింగ్ కోఠి కామినేని వైద్యుల అరుదైన ఘనత



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 5

హైదరాబాద్,భుజం నుంచి మెడ, ఛాతీ లోపలి భాగం వరకు వ్యాపించిన ఓ భారీ 'క్లావిక్యులర్ ట్యూమర్'ను కింగ్‌కోఠి కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా తొలగించారు. కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ (సిటీవిఎస్), సర్జికల్ ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన నిపుణుల బృందం సుమారు 8 గంటల పాటు శ్రమించి 62 ఏళ్ల నాగయ్యకు ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నాగయ్య శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముఖం వాపు వంటి సమస్యలతో సెప్టెంబర్ 9న ఆస్పత్రిలో చేరారు. వైద్య పరీక్షల్లో ఆయన కాలర్‌బోన్ (క్లావికిల్) లోపలి చివరి భాగం నుంచి ఏర్పడిన భారీ కణితి మెడతో పాటు ఛాతీలోని మీడియాస్టినమ్ వరకు వ్యాపించినట్లు గుర్తించారు. దాంతోపాటు థైమస్ గ్రంథి వాపును సైతం గుర్తించారు. ఈ కణితి శ్వాసనాళంతో పాటు అయోర్టిక్ ఆర్చ్, కుడివైపు బ్రాకియోసెఫాలిక్ ఆర్టరీ, ఎడమవైపు సబ్‌క్లావియన్, కామన్ కరోటిడ్ వంటి ప్రధాన రక్తనాళాలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సిటీ సర్జన్ డాక్టర్ ముసునూరు రవికిరణ్ తెలిపారు. కణితి పరిమాణం, కీలక అవయవాలపై దాని ప్రభావం దృష్ట్యా వివిధ విభాగాల వైద్యులు చర్చించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 16న సిటీవిఎస్ సర్జన్ డాక్టర్ ముసునూరు రవికిరణ్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శివకుమార్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సందీప్ శ్రీరామ్ బృందం శస్త్రచికిత్స పూర్తి చేసింది. శ్వాసనాళంపై ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ చైతన్య, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రాకేశ్ బ్రాంకోస్కోపీ సాయంతో ఇంట్యూబేషన్ చేసి శ్వాసమార్గాన్ని సురక్షితంగా నిర్వహించారు. ప్రస్తుతం బాధితుడు నాగయ్య పూర్తిగా కోలుకోవడంతో సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు వెల్లడించారు.

ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్





మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రజల అర్జీలను స్వీకరించారు.తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర తనకు పంచాయతీ నుంచి 17 లక్షల 3 వేల 450 రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని వీటిని త్వరగా చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ పరిశీలించి అక్టోబర్ 10 నాటికి విచారణ నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన బోడ యమున తాను బీటెక్ పూర్తి చేశానని, కుటుంబ పరిస్థితుల కారణంగా తనకు ఖమ్మం జిల్లాలో లేదా సమీప ప్రాంతాలలో ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మామిడాల అనసూర్య తన కోడలు నుంచి జీవనభృతి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. జి. వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ నివాళులు:జి. వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభానికి ముందు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. వెంకటస్వామి (కాక) సేవలను, పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. మంత్రిగా, వివిధ కీలక పదవుల్లో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి,పేదల సంక్షేమానికి జి. వెంకటస్వామి విశేష కృషి చేశారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు, పేదలు, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం వారు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహనీయుల ఆశయాలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి

రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలి

సేవాభావంతో ప్రజలకు చేరువ కావాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా అక్టోబర్05(మీడియా టుడే)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవతా సేవలకు రెడ్ క్రాస్ సంస్థ చిరునామాగా నిలవాలని జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. సేవాభావంతో ప్రజలకు చేరువై, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని అన్నారు.భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై వారితో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకంగా నిర్వహించాలని సూచించారు. సహాయం అవసరమైన వారిని గుర్తించి, వారికి సకాలంలో సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందేలా సంబంధిత వైద్య సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.విపత్తులు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక కార్యక్రమాల్లో నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల భద్రతపై అవగాహనకు 'మాట్లాడే బొమ్మ

మంచి స్పర్శ, చెడు స్పర్శను సులభంగా వివరించే బొమ్మను ఆవిష్కరించిన

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా అక్టోబర్05(మీడియా టుడే)

చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను సులభంగా వివరించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమకూర్చిన 'మాట్లాడే బొమ్మ'ను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆవిష్కరించారు.సోమవారం కలెక్టర్ తన కార్యాలయ గదిలో బొమ్మ పనితీరును పరిశీలించారు. బొమ్మ శరీరంలోని నిర్దేశిత భాగాలను తాకినప్పుడు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి ఎలా వివరిస్తుందో బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రత్యక్షంగా చూపించారు. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు బొమ్మ ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు తమ భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాట్లాడే బొమ్మను పాఠశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో ఉపయోగించాలని సూచించారు. అసౌకర్యం కలిగించే స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా చిన్నారుల్లో ధైర్యాన్ని పెంపొందించాలన్నారు. బాల్యవివాహాల నివారణ, బాలల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా రెండు మాట్లాడే బొమ్మలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఒకదాన్ని జిల్లా కోర్టుకు అందించనున్నట్లు, మరోదాన్ని బాల రక్ష భవన్‌లో ఉంచనున్నట్లు వివరించారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాలల్లో, ఇతర అవగాహన సదస్సుల్లో ఈ బొమ్మను ఉపయోగించనున్నట్లు అధికారులు తెలిపారు. మంచి స్పర్శ, చెడు స్పర్శతో పాటు లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిర్మూలనపై చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికృష్ణ, సోషల్ కోఆర్డినేటర్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం తగదు.

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా అక్టోబర్05(మీడియా టుడే)


ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు, అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని స్పష్టం చేశారు.సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్, సంపత్ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు.ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేసి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో మూడు దశల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆయా స్థాయిల్లో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు.ఫిర్యాదులో పేర్కొన్న సమస్య ఏమిటి, అది ఎందుకు ఉత్పన్నమైంది, పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలేమిటి అనే అంశాలను స్పష్టంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం సాధ్యమా, సాధ్యం కాకపోతే అందుకు గల కారణాలేమిటి అనే వివరాలను కూడా ఫిర్యాదుదారులకు తెలియజేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతతో స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సంబంధిత అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.నూతన సమీకృత కలెక్టరేట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలను వెంటనే ప్రారంభించి, పరిపాలనా కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలన్నీ తమ కార్యాలయాలను నూతన సమీకృత కలెక్టరేట్‌కు తరలించి, ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు.కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 1, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగాలకు సంబంధించి 9, ఇతర శాఖలకు సంబంధించి 4 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో చలో ఉస్మానియా

- ఎమ్మెస్ఎఫ్ యుద్ధభేరికి ఉప్పల్ విద్యార్థులు కదిలిరావాలి

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 05

ఉప్పల్ ఇన్‌చార్జి కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఎమ్మెస్ఎఫ్ యుద్ధభేరి కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గంలోని విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గంగా ప్రణయ్, ఉప్పల్ అధ్యక్షుడు క్రాంతి కిరణ్, చిల్కానగర్ అధ్యక్షుడు బాలరాజ్, మల్లాపూర్ అధ్యక్షుడు కొల్లూరి రవి, సంతోష్ కుమార్, ఉప్పల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు యోగేష్, కొరపాక రమేష్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



గీతంలో ఎడిటింగ్, ప్రచురణపై కార్యశాల



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 5 :

వ్రాతప్రతి నుంచి మార్కెట్ వరకు.. సంపాదకత్వం, ప్రచురణలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, దానిని ఆచరణాత్మకంగా తెలియజేసే రెండు రోజుల కార్యశాల సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ప్రారంభమైంది. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)కు చెందిన ఆంగ్ల, ఇతర భాషల విభాగం దీనిని ఏర్పాటు చేసింది. ఓరియంట్ బ్లాక్ స్వాన్, జుబాన్ బుక్స్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో పాల్గొనే వారికి సమకాలీన ప్రచురణ పద్ధతులపై ఆచరణాత్మక అవగాహనను అందిస్తోంది. ఈ సందర్భంగా, జుబాన్ వారి 'పోస్టర్ ఉమెన్' కలెక్షన్ ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలలో స్త్రీవాద రచయిత్రి, ప్రచురణకర్త, యాక్టివిస్ట్ ఊర్వశి బుటాలియా, ది ఇండియా ఫోరమ్ ఎడిటర్-ఇన్-చీఫ్ సి.రామ్మనోహర్ రెడ్డి, ఓరియంట్ బ్లాక్ స్వాన్. హ్యూమానిటీస్ అసిస్టెంట్ పబ్లిషర్ శ్రీనాథ్ శ్రీధరన్ తో సహా పలువురు ప్రముఖ పబ్లిషింగ్ నిపుణులు పాల్గొంటున్నారు. తొలిరోజు, ఎస్. శ్రీనాథ్ ప్రచురణ వ్యవస్థ, సంపాదకీయ పని విధానాలు, విద్యాపరమైన పుస్తక నిర్మాణం, కాపీరైట్, అనుమతులు, సంస్థాగత శైలి ప్రమాణాలు, అలాగే కంటెంట్, కాపీ ఎడిటింగ్ వంటి అంశాలపై దృష్టి సారించారు. ఒక వ్రాతప్రతిని ప్రచురణ దశకు తీసుకువెళ్లడంలో ఇమిడి ఉన్న సంపాదకీయ, ఉత్పత్తి ప్రక్రియలపై ఇందులో పాల్గొంటున్న వారికి ఆచరణాత్మక అవగాహన కల్పించడానికి, ఒక ప్రత్యేక కాపీ-ఎడిటింగ్ అభ్యాసాన్ని నిర్వహించారు. రెండు రోజు ఊర్వశి బుటాలియా, డాక్టర్ సి. రామ్మనోహర్ రెడ్డిల సెషన్లు ఉంటాయి. 'చారిత్రక రికార్డుల అన్వేషణలో స్త్రీవాదులు', 'స్త్రీవాద ప్రచురణ రాజకీయాలు, ఆచరణ' అనే అంశాలపై ఊర్వశి ప్రసంగించనున్నారు. పోస్టర్ ఉమెన్ ఆర్కైవ్ ను నిర్మించడంలో జుబాన్ అనుభవాన్ని, దాని ప్రచురణ కార్యక్రమం యొక్క పరిణామాన్ని, ప్రచురణ, రాజకీయాలు, భావజాలం, ఆర్థిక శాస్త్రం మధ్య ఉన్న సంబంధాన్ని అన్వేషిస్తారు. అలాగే డాక్టర్ రెడ్డి 'డిజిటల్ వార్తా ప్రచురణ: అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశ డిజిటల్ వార్తా రంగం, దాని ప్రభావం, పరిమితులు, ఈ రంగానికి వస్తున్న అవకాశాలను పరిశీలిస్తారు. ఈ కార్యశాల, ఒక వ్రాతప్రతి ప్రయాణంలోని వివిధ దశలైన ఎడిటింగ్, ప్రూఫ్ రీడింగ్ నుంచి ఉత్పత్తి, మార్కెటింగ్, వ్యాప్తి వరకు విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా, విద్య, ప్రచురణ పరిశ్రమకు మధ్య ఉన్న సంబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల, ఇతర భాషల విభాగం అధ్యాపకులు డాక్టర్ దేబద్రిత చక్రవర్తి, డాక్టర్ ప్రతీమ్ దాస్ నిర్వహిస్తున్నారు.గీతంలో ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవం.. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సోమవారం ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవం 2026ను ఘనంగా జరుపుకుంది. పలు విద్యార్థి సృజనాత్మక కార్యక్రమాలతో పాటు విజ్ఞానదాయకమైన ఆతిథ్య ఉపన్యాసంతో ఇవి మరింత ఆకట్టుకున్నాయి. ప్రఖ్యాత వాస్తుశిల్పి సమర్ రామచంద్ర అసోసియేట్స్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ సమరేంద్ర ఎం. రామచంద్ర 'గృహనిర్మాణం: ఒక మానవ దృక్పథం' అనే అంశంపై ప్రసంగించారు. వాస్తుశిల్పాన్ని మానవ-కేంద్రీకృత దృక్పథంతో అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సు వర్ధమాన వాస్తుశిల్పులకు విలువైన అంతర్దృష్టులను అందించింది. ముఖాముఖిలో వక్తతో వారు చురుకుగా సంభాషించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ విద్యార్థి కార్యక్రమాలలో విజేతల సృజనాత్మకత, ఉత్సాహాన్ని గుర్తించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు సుసంపన్నమైన, ఆనందదాయమైన అనుభవాన్ని అందించడంతో పాటు, వాస్తుశిల్ప వృత్తి పట్ల వారిలో మరింత మక్కువను పెంపొందించింది.

బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 5 :

హైదరాబాద్ నగర మాజీ మేయర్ శ్రీ బొంతు రామ్మోహన్ కలిసి రామచంద్రాపురం డివిజన్ సాయి జ్యోతి నగర్ కాలనీ లో ఉన్న భెల్ బస్ డిపో వద్ద బలపరిచిన ఎవీఖ ఎబొఖ ఎఐబీఖీ కూటమి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ కార్యాలయాన్ని ప్రారంభించిన రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, ఎబొఖ ఎఐబీఖీ అధ్యక్షులు బూరుగడ్డ పుష్పనగేష్, అనంతరం భెల్ డిపో లో కార్మికులను కలిసి ప్రచారం చేసి, బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ నెల 9వ తేదిన ఎన్నికల ఉన్న సందర్భంగా మన ఎబొఖ ఎఐబీఖీ కుటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి అని,మనకి లబ్ధి పొందాలి అంటే ప్రభుత్వం ద్వారా బాణం గుర్తుకే ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు.

ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా కోడిచెర్ల వినోద్ కుమార్



కూకట్‌పల్లి, అక్టోబర్ 05 మీడియా టుడే ప్రతినిధి)

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా నియమితులైన కోడిచెర్ల వినోద్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వినోద్ కుమార్‌ను అభినందించి శాలువాతో సన్మానించారు. పార్టీకి, ఓబీసీ మోర్చాకు అంకితభావంతో సేవలందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వెంకట్రామయ్య చెరువు అలుగును పునరుద్ధరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 05: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట సోమవారం రోజున గ్రీవెన్స్ డే లో ఎంపీడీవో రాములు కి వినతి పత్రం సమర్పించారు.వెంకటరామయ్య చెరువు అలుగును పునరుద్ధరించాలని చుట్టుపక్కల రైతులతో కలిసి మెమో రాండం అందజేశారు .ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కందుల హనుమంతు మాట్లాడుతూ అలుగు పూర్తిగ ధ్వంసం కావడంతో చెరువులో నీరు వృధాగా పోవడంతో చెరువు నీటి మట్టం తగ్గుతుందని.తద్వారా చెరువు శిఖం అక్రమ కబ్జాలకు గురవుతుందని తక్షణమే అలుగును పునరుద్ధరించి అక్రమ కబ్జాలకు గురికాకుండా కాపాడాలని చెరువు చుట్టూ హద్దురాళ్లను నాటి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎజాస్, యాటా యిస్తారి,బచ్చా రాములు,కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల ముసుగులో ఇసుక అక్రమ రవాణా

కూలీల పాట్ట కొడుతున్న జేసీబీల దందా!

అర్ధరాత్రి వేళ వాగుల్లో తవ్వకాలు.. లారీల్లో పట్టణ ప్రాంతాలకు తరలింపు?

ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (మీడియా టుడే):

ములుగు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇసుక రవాణా వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వాగులు, నదీ పరివాహక ప్రాంతాల నుంచి అర్ధరాత్రి వేళల్లో జేసీబీల సహాయంతో ఇసుకను తవ్వి లారీల్లో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. దీంతో ఇసుక అక్రమ రవాణాపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.స్థానికంగా లభించే ఇసుకపై ఆధారపడి జీవనం సాగించే కూలీలకు ఉపాధి కల్పించాల్సిన పరిస్థితుల్లో జేసీబీలతో పెద్ద మొత్తంలో ఇసుకను తవ్వి తరలించడం వల్ల కూలీల ఉపాధికి గండిపడుతోందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నస్థాయిలో కూలీలు నిర్వహించే పనులను యంత్రాలతో చేయడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటోందని స్థానిక కూలీలు వాపోతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు రాత్రి వేళల్లో వాగుల నుంచి ఇసుకను తవ్వి లారీల ద్వారా వరంగల్, హైదరాబాద్ తదితర పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరలింపునకు సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఎన్ని వాహనాలకు రవాణా అనుమతులు ఉన్నాయి? నిర్ణీత పరిమితులకు లోబడే ఇసుకను తరలిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

విలేకరి పేరును అడ్డుపెట్టుకుంటున్నారా?

ఇసుక రవాణా వ్యవహారంలో కొందరు వ్యక్తులు తమను విలేకరులుగా పరిచయం చేసుకుంటూ జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా చర్చకు వస్తున్నాయి. జర్నలిస్టు గుర్తింపును అడ్డుపెట్టుకుని ఇసుక రవాణా వ్యవహారాల్లో ప్రభావం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఈ అంశంపైనా వాస్తవాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.నిజంగా ఎవరైనా జర్నలిస్టు వృత్తి పేరును అడ్డుపెట్టుకుని అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే, వారి హోదాతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదే సమయంలో ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయకుండా, సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

అర్ధరాత్రి తవ్వకాలపై అధికారుల నిఘా ఏది?

వాగులు, నదీ పరివాహక ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో జేసీబీలు, లారీలు సంచరిస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో నిఘా పెట్టడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇసుక తవ్వకాల వల్ల వాగుల సహజ ప్రవాహం దెబ్బతినడంతో పాటు పర్యావరణంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రాంతానికి అధికారిక అనుమతి ఉందా? జేసీబీల వినియోగానికి, లారీల ద్వారా రవాణాకు నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా? రాత్రి సమయంలో రవాణాకు ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



సంయుక్త తనిఖీలు చేపట్టాలని డిమాండ్

ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు లేదా రవాణా చేస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులు, వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అదేవిధంగా అనుమతులతోనే ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లయితే ఆ వివరాలను అధికారులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. తద్వారా అక్రమ రవాణాపై వస్తున్న ఆరోపణలకు తెరపడటంతో పాటు, అనుమతులున్న వారి ప్రతిష్ఠకు కూడా భంగం కలగకుండా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.మొత్తంగా ములుగు జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణాపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం

సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా అంగన్ మిలన్ సేవ కార్యక్రమం



గజ్వేల్ అక్టోబర్ 5 మీడియా టూ డే

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 14 15వ వార్డుల అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్ మిలన్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దిపేట జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుమతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక మహిళలు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో చిన్నారుల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిని ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. అనంతరం నాయకులు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మమేకమై వారికి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నారులతో గడిపిన సమయం ఎంతో ఆనందాన్ని కలిగించిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్‌రెడ్డి,సిద్దిపేట జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సిల్వేరు కుంకుమరాణి,గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్‌కుమార్,పట్టణ ఉపాధ్యక్షురాలు చెన్నోజి నీరజ, జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంతూరి మమత తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో విజయవంతంగా మండల ప్రజావాణి కార్యక్రమం

23 మంది అధికారులు హాజరు, 6 ఫిర్యాదులు స్వీకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 05: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు.మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎ. రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన 23 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుండి మొత్తం 6 దరఖాస్తులు / ఫిర్యాదులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు: 1.తహశీల్దార్ (సి.లాల్ బహదూర్) - 2 ఫిర్యాదులు2. ఇరిగేషన్ (సుచరిత, ఎ ఈ ఈ) - 1 ఫిర్యాదు3.పంచాయతీ రాజ్ (ఎండీ. రఫీ, ఎం పీ) - 2 ఫిర్యాదులు4. ఆర్ వి వి (ఆశిష్ రాఘవ, ఎ ఈ ఈ) - 1 ఫిర్యాదు5. పి ఆర్ (సందీప్ రెడ్డి, ఎ ఈ ఈ) - 1 ఫిర్యాదుపజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎం పి డి ఓ కోరారు.ఇదిలా ఉండగా,గత నెల 28.09.2026న జరిగిన ప్రజావాణికి ముగ్గురు అధికారులు హాజరుకాకపోవడంపై ఎంపీడీవో ఎంపీడీవో జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. అడిషనల్ ఏ ఈ (పి ఆర్) సందీప్ రెడ్డి వలిగొండ ఎంపీపీ మీటింగ్ కు, ఎస్ హెచ్ ఓ జి.సతీష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. కె. జ్యోత్స్న జిల్లా మీటింగ్ కు హాజరైనట్లు లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి.లాల్ బహదూర్, ఎం పి ఓ,ఎండీ.రఫీ, ఎం ఏ ఓ అజాజ్ అహ్మద్ ఖాన్, ఎం ఈ ఓ సురేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ బేబీ శాలిని,వివిధ శాఖల ఏ ఈ లు, అంగన్వాడీ సూపర్వైజర్లు,పోలీస్, ఫారెస్ట్, ఫైర్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

వెంకట్రామయ్య చెరువు అలుగును పునరుద్ధరించాలీ.



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 05: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట సోమవారం రోజున గ్రీవెన్స్ డే లో ఎంపీడీవో రాములు కి వినతి పత్రం సమర్పించారు .వెంకట రామయ్య చెరువు అలుగును పునరుద్ధరిం చాలని చుట్టుపక్కల రైతులతో కలిసి మెమోరాండం అంద జేశారు .ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కందుల హనుమంతు మాట్లాడుతూ అలుగు పూర్తిగ ధ్వంసం కావడంతో చెరువులో నీరు వృధాగా పోవడంతో చెరువు నీటి మట్టం తగ్గుతుందని.తద్వారా చెరువు శిఖం అక్రమ కబ్జాలకు గురవుతుందని తక్షణమే అలుగును పునరుద్ధరించి అక్రమ కబ్జాలకు గురికాకుండా కాపాడాలని చెరువు చుట్టూ హద్దురాళ్లను నాటి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎజాస్, యాటా యిస్తారి,బచ్చా రాములు,కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 5 :

పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ రఘునందన్ రావు మాట్లాడుతూ, పటాన్‌చెరు ప్రాంతంలో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభ అభినందనీయం -- మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ అభివృద్ధి చెందాలి -- ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరులో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. సంస్థ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ మరింత అభివృద్ధి చెంది మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా లక్ష్మణ్. బైండ్ల కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి, మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ ముదిరాజ్, రాము, సుజాత, శిరీష, భాస్కర్, రమేష్, కృష్ణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ నిర్వాహకులకు ఎంపీ శ్రీ రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కుర్ర సత్యనారాయణ, ఈర్ల రాజు ముదిరాజ్‌తో పాటు పాల్గొన్న బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



పేదలకు వైద్యం అందేలా బస్తీ దవాఖానాలు పెంచాలి

- సాయంత్రం 6 తర్వాత కూడా వైద్య సేవలు అందించాలి

- డిప్యూటీ కమిషనర్‌కు సాయిని నవీన్ కుమార్ వినతి

మీడియా టుడే,బోడుప్పల్, అక్టోబర్ 5:

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బస్తీ దవాఖానాల సంఖ్యను పెంచడంతో పాటు ప్రస్తుతం ఉన్న దవాఖానాల్లో సాయంత్రం వేళల్లోనూ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అడ్వకేట్, సామాజిక కార్యకర్త, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సాయిని నవీన్ కుమార్ కోరారు. ఈ మేరకు భగత్ సింగ్ యువజన మండలి తరఫున డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.రోజువారీ కూలీలు, నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనుల్లో నిమగ్నమై ఉంటారని, పని వేళల్లో వైద్య కేంద్రాలకు వెళ్లడం కష్టంగా మారుతోందన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అనధికారికంగా వైద్యం చేసే నకిలీ వైద్యులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ప్రజలకు సమీపంలో ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంటే ఈ సమస్యను కొంతవరకు నివారించవచ్చన్నారు.అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల తర్వాత కూడా ఓపీ సేవలు, వైద్యులు, మందులు, ప్రాథమిక పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నవీన్ కుమార్ కోరారు. బస్తీ దవాఖానాల సేవలు, పని వేళలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



పటాన్ చెరులో అండర్--17 బాలికల క్రికెట్ సెలక్షన్స్- పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్



పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే, అక్టోబర్ 5 :

పటాన్ చెరు పట్టణంలోని ధిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన 70వ ా+ఖీ× కంబైన్డ్ మెదక్ డిస్ట్రిక్ట్ అండర్--17 బాలికల క్రికెట్ సెలక్షన్స్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ , మైత్రి క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ హనుమత్ రెడ్డి , ఎం. రామరాజు, కోచ్‌లు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు. క్రీడల్లో బాలికలను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభకు మంచి వేదిక కల్పించవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనండి, ప్రతిభను చాటండి, విజయాల వైపు అడుగులు వేయండి పృథ్వి రాజ్ అన్నారు.

గరిడేపల్లి గ్రామంలో ఘనంగా గ్రామీణ మదింపు కార్యక్రమం



?గరిడేపల్లి: అక్టోబర్5: మీడియా టుడే:
సమగ్ర గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా గరిడేపల్లి గ్రామంలో రైతు సంక్షేమం మరియు గ్రామీణ మదింపు (పి.ఆర్.ఏ) కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది. హైదరాబాద్‌లోని చైతన్య విశ్వవిద్యాలయ విద్యార్థులు మరియు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సంచలనాత్మక కార్యక్రమం చేపట్టడం జరిగింది.?ముఖ్య అతిథుల అపూర్వ స్పందన?గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వారితో పాటు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీ డి. నరేష్ గ, శ్రీ కిరణ్ , మరియు ఇఫ్కో సంస్థ ప్రతినిధి శ్రీ వంశీ, పాల్గొని గ్రామీణాభివృద్ధిలో ఆధునిక పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ అధికారి శ్రీ పృథమ్ కుమార్ గారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి షిరీష, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో క్రియాశీలకంగా భాగస్వామ్యులయ్యారు.?గ్రామ వనరులు మరియు సమస్యలపై విశ్లేషణ?ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు శాస్త్రవేత్తలుగ్రామస్థులతోకలిసిక్షేత్రస్థాయిలో
ర్యటించారు.?గ్రామంలోని వ్యవసాయ విధానాలు మరియు పంటల సాగు తీరును పరిశీలించారు.?లభ్యమయ్యే సహజ వనరుల వినియోగంపై సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ?సామాజిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు మరియు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చలు జరిపారు.?వివిధ రకాల మదింపు పద్ధతులను ఉపయోగించి గ్రామం యొక్క సమగ్ర చిత్రపటాన్ని తయారు చేశారు. ?వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులు అందించిన అమూల్యమైన సూచనలు, గ్రామ రైతులు చూపిన సహకారం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ మదింపు ద్వారా సేకరించిన సమాచారంతో గరిడేపల్లి గ్రామం సర్వతోముఖాభివృద్ధికి స్పష్టమైన రూపురేఖలు వస్తాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రమణేశ్వరంలో వైభవంగా 'సనాతన ధర్మ సహస్ర సూత్రాలు' గ్రంథావిష్కరణ

1008 సంస్కృత సూత్రాలలో సనాతన ధర్మ తత్వం

ప్రతి హిందువూ అధ్యయనం చేయదగిన గ్రంథమని జగద్గురువుల ప్రశంస

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 5/మీడియా టుడే:
జగద్గురు శ్రీ రమణానంద మహర్షి సంస్కృతంలో రచించిన 'సనాతన ధర్మ సహస్ర సూత్రాలు' గ్రంథావిష్కరణ మహోత్సవం సోమవారం భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో అత్యంత వైభవంగా జరిగింది. జగద్గురు స్వామి అవధేశ్ ప్రపన్నాచార్య, జగద్గురు యోగేశ్వర్ ఆనంద్ జీ మహారాజ్, జగద్గురు స్వామి నరేంద్రనాథ్ సరస్వతి జీ మహారాజ్, విమల్ దేవ్ ఆశ్రమ్ జీ మహారాజ్, మహామండలేశ్వర్ రాజేందర్ గిరి స్వామి, మహామండలేశ్వర్ రాజేశ్వర్ దాస్ జీ మహారాజ్, మహామండలేశ్వర్ కామేశ్వర్ పురి జీ, స్వామి హర్షానంద తదితర ఉత్తర భారతదేశ ఆధ్యాత్మిక ప్రముఖులు, వివిధ రాష్ట్రాల ఆశ్రమాధిపతులు, పీఠాధిపతులు ఈ వేదికలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజర య్యారు. ఆధ్యాత్మిక ప్రముఖులకు పూర్ణకుంభంతో సంప్రదా యబద్ధంగా స్వాగతం పలికారు. బంగారు శివలింగానికి అభిషేకం నిర్వహించిన అనంతరం, అతిథులు జ్యోతిర్మండల ఆలయంలోని నక్షత్ర, నవగ్రహ, రాశ్యాత్మక దేవతలను దర్శించుకున్నారు.గ్రంథావిష్కరణ వేదికపై శ్రీ రమణానంద మహర్షి ఆధ్యాత్మిక ప్రముఖులను పేరుపేరునా సత్కరిం చారు. అనంతరం జగద్గురువులు,మహామం డలేశ్వరులు, పీఠాధిపతుల సమక్షంలో గ్రంథాన్ని ఆవిష్కరిం చారు. సనాతన ధర్మ తత్వాన్ని 1008 సంస్కృత సూత్రాల రూపంలో అందించిన ఈ రచనను అతిథులు ఆశీర్వదించారు. సనాతన ధర్మంపై అవగాహన పెంచుకునేందుకు ఈ గ్రంథం విశిష్ట మార్గదర్శకమని, ప్రతి హిందువూ అధ్యయనం చేయదగినదని పలువురు జగద్గురువులు ప్రశంసించారు. ధర్మ తత్వాన్ని ప్రజలకు చేయవ చేయడంలో ఇటువంటిరచనలకుఎంతోప్రాధాన్యంఉందనిఅభిప్రాయ పడ్డారు.సనాతన ధర్మం అనాది ధర్మమని, దానికి ఆరంభం లేదని వారు వివరించారు. తన ఆత్మలోని దైవాన్ని దర్శించడమే ఆ ధర్మపు అసలైన సారమని పేర్కొన్నారు. అంతర్ముఖ సాధన,



ఆత్మజ్ఞానం, దైవానుభూతి ద్వారా ధర్మాన్ని జీవితంలో అనుభవించాలని సందేశమి చ్చారు.గ్రంథ రచయిత శ్రీ రమణానంద మహర్షికి అతిథులు అభినందనలు, ఆశీస్సులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ధర్మబోధ, ఆధ్యాత్మిక సందేశాలు, సంప్రదాయ సత్కారాలతో మహోత్సవం ముగిసింది.

యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ గా ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఎన్నిక

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిగిరిలో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల్లో డైరెక్టర్గా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం రోజు జరిగిన ఉత్కంఠ భరిత ఎన్నికల్లో పూర్ణచందర్ రాజు సమీప అభ్యర్థి పై 700 తేడాతో విజయం సాధించారు.వీరీ విజయం పట్ల మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు జెట్ట యాదగిరి, మోదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, అజీమొద్దీన్, పంజాల కృష్ణమూర్తి, కొత్తకొండ శ్రీనివాస్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సయ్యద్ బీర్ జాన్ బి పార్థివదేహానీకి కాంగ్రెస్ పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘంటించిన గ్రామ కాంగ్రెస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన సయ్యద్ బీర్ జాన్ బి అకస్మాత్తుగా మృతి చెందినది. ఆమె పార్థివ దేహానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమాల కృష్ణ గ్రామ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంత్ గౌడ్ ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి తండా శ్రీశైలం గౌడ్ కందటి దశరథ రెడ్డి పిఏ సిఎస్ డైరెక్టర్ శ్రీరాముల ఋషి బొడిగె వెంకటయ్య గౌడ్ దేవస్థాన కమిటీ చైర్మన్ మురారిశెట్టి సురేష్ గుప్తా కట్టెకోల రమేష్ గౌడ్ షేక్ నసీరుద్దీన్ సయ్యద్ జహంగీర్ మామిడి రాజిరెడ్డి కోల నర్సయ్య గౌడ్ సయ్యద్ గని కొమురెల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూలు జిల్లాలో పత్తికి మద్దతు ధర కరువు

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):



నాగర్ కర్నూలు జిల్లాలో పత్తి పంటకు మద్దతు ధర లభించడం లేదని రైతులు వాపోతున్నారు. కేంద్రం ప్రకటించిన క్వింటాల్ పత్తి మద్దతు ధర 8,667 కాగా వ్యాపారులు 7,800 నుండి 8,200 కి కొనుగోలు చేస్తున్నారని, రైతులు వాపోయారు. జిల్లాలో 2.75 లక్షల ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేశారు. ఎలినోవో ప్రభావంతో పత్తి పంట దిగుబడి తగ్గిందని రైతులు పేర్కొన్నారు.

ఎర్రవల్లి వరి పంటల్లో తెగులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏవో

మొగి పురుగుతో వరికి ముప్పు సకాలంలో

మందులు పిచికారీ చేయండి ఏవో రాము సూచన

మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము

మర్కూక్ అక్టోబర్ 05మీడియా టూ డే



ఎర్రవల్లి గ్రామంలో వరి పంటలను మండల వ్యవ సాయ అధికారి బోయి నపల్లి రాము క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వరి పంటలో మొగి పురుగు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఉనికిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రాముమాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. మొగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50% స్రా 400 గ్రాములు 200 లీటర్ల నీటికి లేదా కోరాజెన్ 60 ఎంఎల్ 200 లీటర్ల నీటికి లేదా ఫిప్రోనిల్ 5% ఎస్ సీ 400 ఎంఎల్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటమైసిన్ 0.2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తెగులు కనిపించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు, రైతులు పాల్గొన్నారు.

పొష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం నిండు నూరేళ్ల ఆయుష్షు

జాతీయ పొష్టికాహార మాసోత్సవాలు ఘనవిజయం

గర్భిణులు, బాలింతలు, పిల్లల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం: సీడీపీఓ పార్వతి



గరిడేపల్లి: అక్టోబర్ 5: మీడియా టుడే:
గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజూ తగినపాళ్లలో పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఐసీడీఎస్ హుజూర్నగర్ ప్రాజెక్ట్ శిశు అభివృద్ధి ప్రణాళికా అధికారి (సీడీపీఓ) ఏ. పార్వతి స్పష్టం చేశారు. తొమ్మిదవ జాతీయ పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా కీతవారిగూడెం సెక్టార్ పరిధిలోని వెలిదండ గ్రామ రైతు వేదిక వద్ద ఈరోజు పౌష్టికాహార మాసోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య రక్షణే పరమావధిగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా అందిస్తున్నామని, అర్హులైన వారందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.?తల్లిపాలే చిన్నారులకు శ్రీరామరక్ష?తల్లిపాలే బిడ్డకు నిజమైన శ్రీరామరక్ష అని పార్వతి పేర్కొన్నారు. తల్లిపాల ద్వారా లభించే అమూల్యమైన పోషకాలు మరే ఇతర ఆహారం ద్వారా లభించవని, ప్రతి తల్లి తన బిడ్డకు తప్పకుండా ముర్రుపాలతో పాటు తల్లిపాలను అందించాలని కోరారు. తల్లిపాలు త్రాగించడం వల్ల తల్లి బిడ్డల మధ్య అనుబంధం, ఆప్యాయతలు మరింత బలపడతాయని ఆమె వివరించారు.?తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు?తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహారాన్ని మన ఇంటి వద్దే సులభంగా తయారు చేసుకోవచ్చని తెలిపారు. స్వయంపాకం వంటకాల వలన సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని, దీనివల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి (వ్యాధి నిరోధక శక్తి) పెరుగుతుందని చెప్పారు. పల్లీ పట్టీలు, నువ్వుల ఉండలు, మునగాకు పకోడీ, పాలకూర పకోడీ తదితర పౌష్టికాహార వంటకాలను ఇళ్లలోనే తయారు చేసుకొని తినడం ద్వారా పోషకాహార లోపాన్ని పూర్తిగా నివారించవచ్చని సూచించారు.?ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంత వేడుకలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన మరియు అక్షరాభ్యాస వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.?ప్రదర్శనలు: సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే విధంగా తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రత్యేక ప్రదర్శనశాలల్లో (స్టాల్స్‌లో) ఉంచారు.?ఈ కార్యక్రమంలో వెలిదండ సర్పంచ్ చెనగాని సాంబయ్య, ఉప సర్పంచ్ యానాల సోమయ్య, రంగాపురం సర్పంచ్ కట్టా కళ్యాణి, అంగన్వాడీ పర్యవేక్షకురాలు పోటు వసంత లక్ష్మి, పోషణ్ అభియాన్ సమన్వయకర్త యానాల రాజేష్, అంగన్వాడీ ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ యస్ నియోజక వర్గ నాయకులు పిల్లుట్ల రఘును ఘజ మాలతో ఘనంగా సన్మానం



సూర్యాపేట / హుజూర్ నగర్,
అక్టోబర్ 05. మీడియా టుడే :
పట్టణ కేంద్రం లో బిఆర్ యస్ సీనియర్ నియోజకవర్గ ఉద్యమ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్ ఆఫీస్ నందు సోమవారం రోజు జరిగిన సన్మాన కార్యక్రమం లో డాక్టర్ రఘును బి ఆర్ యస్ పట్టణ నాయకులు ఘనంగా శాలువా, ఘజ మాలతో సన్మానించారు. బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆశీర్వాదం తో హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకొని మీ రఘు అన్న ఉంటారని, గత ఆరుసార్లు శాసనసభ్యులుగా ఉ మంత్రిగా పనిచేస్తున్న నాయకుడు ఈ నీయోజక వర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని తన సొంత ప్రయోజనాల కోసం ఈరోజు హుజూర్ నగర్ ను సిమెంట్ ఇండస్ట్రీల వారికి తాకట్టు పెట్టారని, నియోజకవర్గం ఉత్తంకుమార్ రెడ్డి చాలా ఇచ్చిందని తను మాత్రం మంత్రిగా ఉండి ప్రజల బాధలను పట్టించు కోకుండా ఆకాశంలో చక్కెరలు కొడుతూ నేల మీద ఉన్న ప్రజానీకాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈరోజు నియోజకవర్గంలో సాగు, తాగునీటి, కరెంటు కష్టాలతో రైతాంగం అవస్థలు పడుతున్నప్పటికీ వారి బాధలను ఏ మాత్రం పట్టించుకోకుండా ఉత్తమ్ రాష్ట్ర రాజకీయాలలో బిజీ అయిపోయి ప్రజలను గాలికి వదిలేసి హెలికేప్టర్ లో చక్కర్లు కొడుతోతున్నారని, గత ఆరుసార్లు ఎమ్మెల్యేగా మరియు మంత్రి పదవులు చేసినటువంటి ఉత్తమ్ ఆస్తుల మీద శ్వేత పత్రం విడుదల చేసి రాబోయే ఎలక్షన్ లో పోటీ చేయాలనీ లేదంటే నియోజకవర్గం ను వదిలేసి వెళ్లి పోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ ఉద్యమ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్, జడ్పీటీసీ జగన్ నాయక్, ప్రతి కంట భారతి, కోలా శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరాజు, ఎల్లపుల కృష్ణవేణి, దార్ల వీరాస్వామి, జడ అంజి, ఉష, కొండల్, సైదా, నరసింహ, వెంకన్న, రమేష్, గోపి,వీరభద్రం, అర్షిత్, భాస్కర్, నాగరాజు, కారింగుల మంగమ్మ, ఐల వీణ, పులి నాగమణి, పాలకూరి మమత, ప్రమీల, జడ గోపి, ముసుగ సతీష్, రియాజ్, రోహిత్, గౌతమ్ చిరంజీవి, అలీ, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తోట కోటేశ్వరావు, మల్లికాంటి వెంకటేష్, అట్కూరి జయంతి తదితరులు అధిక సంఖ్య లో మహిళలు బి ఆర్ యస్ నాయకులు పాల్గొన్నారు.

భవాని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గవర్నర్ సతీమణి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 05



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కీసర శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సతీమణి జానకి శుక్ల సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ వెంకటేశం శర్మ వేద పండితుల మంత్రోచ్ఛారణ లో మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో వెంకటరెడ్డి, ఎసిపి చక్రపాణి, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, కీసర డివ్యూటీ కమిషనర్ రామలింగం, కీసర సీఐ రమేష్, ఎస్సై నాగరాజు అధికారులు తదితరులు

పట్టభద్రుల ఎ మ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 5 (మీడియా టుడే):



నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలు, పట్టభద్రుల ఓటు నమోదు, ఓటర్లను చైతన్యపరిచే అంశాలపై సమావేశంలో చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడిని సంప్రదించి, ఓటు హక్కు ఉన్న వారందరూ తమ ఓటును నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి మిర్యాలగూడ పట్టణానికి చెందిన గురుకుల విద్యార్థి ఆవుల నరేందర్ ప్రమాదవశాత్తు కిందపడిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఎల్‌బీ నగర్‌లోని వెల్‌నాక్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆసుపత్రికి వెళ్లి నరేందర్‌ను పరామర్శించారు. నరేందర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వైద్యులను అడిగి చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన బీర్ల ఐలయ్య, నరేందర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.50,000/- ఆర్థిక సాయాన్ని నరేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.నరేందర్‌కు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు కొనసాగిస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ రూ.50 వేల ఆర్థిక సహాయం

కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్--ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో జరిగిన తీవ్ర రైలు ప్రమాదంలో సుమారు 600 గొర్రెలు మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. గొర్రెలే జీవనాధారంగా ఉన్న కిష్టయ్య కుటుంబం ఒక్కసారిగా భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూసింది.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఐలయ్య రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆమె, వారికి ధైర్యం కల్పించారు.బీర్ల ఫౌండేషన్ తరఫున అందించిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలిగించనుంది. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఐలయ్య తెలిపారు.ఇదిలా ఉండగా, ప్రమాదంలో జీవనాధారమైన గొర్రెలను కోల్పోయిన బాధిత రైతు కిష్టయ్యకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇప్పటికే అధికారులను కోరారు.

ఈనాడు రిపోర్టర్ జి.వీ శ్రీనివాస్‌ను పరామర్శించిన టీ జె ఏ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 5 /మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఈనాడు రిపోర్టర్ జి.వి శ్రీనివాస్ మోకాలు బాధతో చికిత్స చేసుకున్న సందర్భంగా సోమవారం రోజున తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ బాబా ఆయన గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితోపాటు టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు రెహమాన్, జి. శ్రీనివాస్, జర్నలిస్ట్ ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే చేయాలని ఆర్డీవోకు వినతి



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5 (మీడియా టుడే):

యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామంలో ప్రభుత్వం భూసేకరణకు ప్రతిపాదించిన సర్వే నంబర్లు 19, 68, 127కు సంబంధించి రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల 19, 68 సర్వే నంబర్లకు సంబంధించిన సర్వే వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రదర్శించగా, వాటిలో పలు తప్పులు, అభ్యంతరాలు ఉన్నాయని రైతులు పేర్కొన్నారు.సర్వే వివరాల్లో లోపాలు ఉంటే నిజమైన భూ యజమానులు, రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 19, 68 సర్వే నంబర్లలో వెంటనే రీ-సర్వే నిర్వహించి, వాస్తవ భూ వివరాలను నిర్ధారించాలని కోరుతూ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ రైతులు సోమవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి న్యాయం చేయాలని వారు కోరారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో రైతు మృతి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ పేట మండలం రాచాలపల్లి గ్రామ శివారులోని కాలువలో నిటి సరఫరా మోటారు సరి చేయబోయి తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన రైతు శ్యామ్ (35) విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య నలుగురు కూతుర్లు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. రైతు శ్యామ్ మృతితో గ్రామంలో, కుటుంబంలో విషాదశాలు అలముకున్నాయి.

జర్నలిస్టుల డిమాండ్లపై పోస్టుకార్డు పోరు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5(మీడియా టుడే):

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, గౌరవ వేతనాలతో పాటు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయూ డబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీం పట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపించారు.ఈ సందర్భంగా తెంజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ హెల్త్ కార్డులు, రెండో విడత అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ మొలుగు శ్రీనివాస్, తెంజు జనరల్ సెక్రెటరీ ఆముదాల సందీప్, తెంజు ఉపాధ్యక్షులు గుండె రాఘవేందర్, ముచ్చర్ల నాగేష్, యూనియన్ ఉపాధ్యక్షులు హనుమంతు సుదర్శన్, ఆంజనేయులు, కోశాధికారి నరేందర్ రెడ్డి, సురమోని బాబు, ఆర్.కృష్ణ యాదవ్, చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు, ఎట్టి లక్ష్మయ్య, మహేందర్ గౌడ్, చెరుకూరి మల్లేష్, అల్లంపల్లి సురేష్, సురేష్ యాదవ్, మహేష్ చారి, గోపాల్, రామ్‌చందర్, శ్రీకాంత్ రెడ్డి, మేకల సురేష్, దుర్గేష్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి పోస్టుకార్డులు పంపించారు.

పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదులపై వేగంగా పోలీస్ సేవలు

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



సూర్యాపేట, అక్టోబర్ 05. మీడియా టుడే :

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.


రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 05 న్యూస్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావును బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్, రాష్ట్ర నాయకులు, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కోలన్ శంకర్ రెడ్డి సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ సమస్యలు, రైతుబంధు, రుణమాఫీ, ఆరు గ్యారంటీల అమలు తదితర ప్రజా సమస్యలపై రాంచందర్ రావు చేస్తున్న పోరాటాలకు కార్యకర్తల తరపున అభినందనలు తెలిపారు.ప్రజా సమస్య పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు పిలుపునివ్వాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులు అటువంటి పోరాటాల్లో ముందుండి ప్రజల పక్షాన నిలుస్తారని కోలన్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

మామిడి పంట అధిక దిగుబడిపై రైతులకు శిక్షణ



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 5):

మామిడిలో అధిక దిగుబడి పై రైతులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామ రైతు వేదిక వద్ద కెవికె శాస్త్రవేత్తలు రైతులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని, మామిడి పూతకు ముందు పూత దశలో వాతావరణ మార్పులకు అనుగుణంగా యజమాని పాటించాల్సిన పద్ధతులు, సస్యరక్షణ చర్యలను, శాస్త్రవేత్తలు వివరించనున్నారని, మండలంలోని రైతులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

కుమ్మరివృత్తిదారుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం



చిన్నంబావి మీడియా టుడే అక్టోబర్ 5

తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం సంఘం (టి ఆర్ కె ఎస్) నాయకుల పిలుపుమేరకు,వనపర్తిజిల్లా,చిన్నంబావి మండల కుమ్మరి సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం చిన్నంబావి మండల ప్రజావాణి కార్యక్రమంలో కుమ్మరివృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనితహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కులవృత్తులను పరిరక్షించి, ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి కుమ్మరి వృత్తిదారులకు అవసరమైన బంకమట్టి అందుబాటులోకి తీసుకురావాలని మండల కుమ్మరి సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండల సంఘం నాయకులు మాట్లాడుతూ, వృత్తిదారులు తయారు చేసే మట్టి ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఆధునిక పరికరాలు,శిక్షణ అందించి,వృత్తి నైపుణ్య అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. కుమ్మరి కుటుంబాలకు ఆర్థిక సహాయంతొ పాటు రుణ సదుపాయాలు కల్పించాలి.తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వ సంస్థల ద్వారా మార్కెట్ అవకాశాలు కల్పించాలి. తరతరాలుగా కొనసాగుతున్న కుమ్మరి వృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, చిన్నంబావి మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల మాతృ సంఘం అధ్యక్షులు వెంకటస్వామి యువజన అధ్యక్షులు హరికృష్ణ ఉపాధ్యక్షులు సుగురు ఆంజనేయులు,గౌరవ అధ్యక్షులు, సూగురు బుచ్చయ్య, గౌరవ సలహాదారులు బుచ్చన్న, మదనాగుల నారాయణ, కుమ్మరి సంఘం నాయకులు,సూగురు భాస్కర్,రమేష్, ఆంజనేయులు, వెంకటస్వామి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం 42 కోట్లు తెచ్చిన ఘనత టీయూడబ్ల్యూజే దే

టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర



జర్నలిస్టుల సంక్షేమ కోసం 42 కోట్లు తెచ్చిన ఘనత టీయూడబ్ల్యూజే దే నని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర అన్నారు. నారాయణఖేడ్ లో జరిగినసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక సంఘం తమదేనని ఆయన అన్నారు.2001లో తెలంగాణ కోసం ఉద్భవించి 25 వసంతాలు పూర్తిచేసుకుని జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘమే టీయూడబ్ల్యూజే అని అన్నారు.కరోను సమయంలో సైతం జర్నలిస్టుల కోసం ప్రత్యేక జీవో తీసుకొచ్చి కరోనా బారిన పడిన ప్రతి జర్నలిస్టులకు 20000 అందించిన ఘనత మన సంఘం దేనిని ఆయన కొనియాడారు.అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలు గాని, అక్రిడేషన్ కార్డుల విషయంలో గాని పోరాడిన సంగం మనదేనని అన్నారు. కరోనా సమయంలో 3980 మంది జర్నలిస్టులకు సుమారుగా 7 కోట్ల రూపాయలు వారి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటుచేసిన సంఘం మనది అన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణమే ఆదుకోవాలని ఆలోచనతో సుమారుగా రాష్ట్రంలో 5,000 మంది జర్నలిస్టులకు లక్ష రూపాయలు చొప్పున,అదేవిధంగా ఐదు సంవత్సరాలు వారి కుటుంబానికి 2000 చొప్పున పింఛను, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం మూడు వేల రూపాయలు మొత్తం 5000 రూపాయలు అందించిన సంఘం ఉందంటే అది టీయూడబ్ల్యూజే నని అన్నారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో సైతం గతంలో మన యూనియన్ 25 వేల మందికి ఇప్పిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుత చైర్మన్ పదివేల మందికి కూడామంది కూడా ఇప్పించకుండా కాలం వెళ్ళబుస్తుందన్నారు అడ్డదిడ్డంగా చీకటి జీవోలు తెచ్చి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు రాకుండా కాలం గడుపుతున్నారు. సంక్షేమం కోసం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా దీని ఘనత ప్రస్తుతం ఉన్న చైర్మన్ దే అన్నారు.ఏది ఏమైనాప్పటికీ మన సంఘం ఒక క్రమశిక్షణతో,ఐక్యతతో ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేటి సభాధ్యక్షులు,ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ పరశురాం రాజు, వేణు, నూతనంగా ఎన్నుకున్న పటాన్చెరు అధ్యక్షుడు రాఘవరెడ్డి, నగేష్,తెంజు అధ్యక్షులు తదితరులున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు అఖిలపక్షం కదిలింది

రేపు రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట భారీ నిరసనకు పిలుపు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 05 న్యూస్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లోని కశేష్ ప్యాలెస్‌లో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. ూ×జజ, జూ×, జూ×(వీ)తో పాటు ఇండియా కూటమి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపడుతున్న 'సేవ్ డెమోక్రసీ వీక్' (గ్రుజవ ణవఎశేఎతీుఎఎ ఔవవన) కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం జరిగింది.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణపై రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల రక్షణ కోసం చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు నిర్ణయించారు.ఈ సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, వామపక్షాలు, ఇండియా కూటమి శ్రేణులు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, పీసీసీ మెంబర్ ఏనుగు జంగారెడ్డి, సానెం శ్రీనివాస్ గౌడ్, సీపీఎం కార్యదర్శి బోడ సామేలు, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, ఎం.ఏ. ఖలీద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, నాయకులు కొత్తకూర్మ మంగమ్మ, శివకుమార్, పుస్తకాల నర్సింగ్ రావు, ఓరుగంటి యాదయ్య, దూడల వెంకటేష్ గౌడ్, దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్ తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా, మండల, డివిజన్ స్థాయికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొని, రేపటి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల గొంతుకగా నిలిచి విద్యా హక్కుల పరిరక్షణ కోసం

పోరాటాలను మరింత ఉధృతం చేద్దాం

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎం డి ఫయాజ్, -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుమల ప్రేమ్ కుమార్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):

విద్యార్థుల గొంతుగా నిలిచి విద్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని మరియు విద్యార్థుల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ముల ప్రేమ్ కుమార్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో గల సిపిఐ కార్యాలయంలో లక్ష్మణాచారి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కొత్త సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ ఫయాజ్ మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బలముల ప్రేమ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఏఐఎస్ఎఫ్ కు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో విద్యార్థులను సంఘటితం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ కీలకంగా పాల్గొన్న చరిత్ర ఉందన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాల్లో అనేక మంది విద్యార్థులు తమ విద్యను పక్కనపెట్టి ఉద్యమాల్లో పాల్గొన్నారని, విద్యార్థి ఉద్యమం దేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా విద్య, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం కోసం ఏఐఎస్ఎఫ్ అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం సందర్భంలో కూడా విద్యార్థులు, యువత నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో భాగస్వాములయ్యారని, ఈ పోరాటంలో విద్యార్థి ఉద్యమానికి చెందిన అనేక మంది కార్యకర్తలు త్యాగాలు చేశారని ఫయాజ్ పేర్కొన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జరిగిన ఆ పోరాటాల స్ఫూర్తిని నేటి విద్యార్థులు కొనసాగించాలని అన్నారు.అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యమైనదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో వివిధ విద్యార్థి సంఘాలు, విద్యార్థి నాయకులు తమ వంతు పాత్ర పోషించారని, విద్యార్థుల ఆందోళనలు ఉద్యమానికి విస్తృత ప్రజా మద్దతు ఏర్పడటంలో భాగమయ్యాయని పేర్కొన్నారు. చివరకు 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యార్థి ఉద్యమాల చరిత్రను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ కేవలం ఒక విద్యార్థి సంఘం మాత్రమే కాదని, విద్యార్థుల హక్కులు, విద్యా హక్కు, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న విద్యార్థి వేదిక అని అన్నారు. నూతన కమిటీ ఈ చారిత్రక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని, కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఏఐఎస్ఎఫ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, లైబ్రరీ, ప్రయోగశాలలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అవసరమైన బోధనా సిబ్బందిని నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బలముల ప్రేమ్ కుమార్ కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారకుండా పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలని, కళాశాలలో ఏ సమస్య వచ్చినా సంఘటితంగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ యూనిట్ కమిటీ విద్యార్థుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.నూతన కమిటీ ఎన్నికనాగర్ కర్నూల్ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నూతన కళాశాల యూనిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించడంతో పాటు విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.డిగ్రీ ఆర్ట్స్ కళాశాల ఐ ఎస్ ఎఫ్ నూతన యూనిట్ కమిటీఅధ్యక్షులు: కొత్త సంతోష్,కార్యదర్శి: బరిగెల జగన్,ఉపాధ్యక్షులు విజయ్, మేనకసహాయ కార్యదర్శులు: ఉదయ్, మధుకోశాధికారి: జ్యోతికాలేజీ యూనిట్ కౌన్సిల్ సభ్యులు: మహేష్, యోగినూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను వారు అభినందించి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవాజ్, అస్సన్, సందీప్, అనిల్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.


పశువుల దొంగల ముఠా అరెస్టు

నలుగురు నిందితుల అదుపులోకి.. రూ.లక్ష నగదు, టాటా ఏస్ ఆటో స్వాధీనం

పోలీసుల దర్యాప్తులో పట్టుబడ్డ ఆత్మకూర్ ప్రాంతానికి చెందిన నిందితులు

మీడియా టుడేకల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 05

కల్వకుర్తి మండలం, పరిసర ప్రాంతాల్లో కొంతకాలంగా పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూర్ ప్రాంతానికి చెందిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.లక్ష నగదు, పశువుల తరలింపునకు ఉపయోగించిన టాటా ఏస్ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. కల్వకుర్తి మండలం, పరిసర ప్రాంతాల్లో పశువుల దొంగతనాలకు సంబంధించిన ఫిర్యాదులు అందడంతో పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టారు. అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి నంద్యాల జిల్లా ఆత్మకూర్ ప్రాంతానికి చెందిన దేగ పుల్లయ్య, పగ్గాల రాముడు, యమ్మని చంద్ర, ఎండీ ఇబ్రహీంలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.నిందితుల నుంచి రూ.లక్ష నగదు, టాటా ఏస్ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పశువుల దొంగతనాలకు సంబంధించి మరిన్ని వివరాలపై విచారణ చేపట్టిన అనంతరం నిందితులపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.ఈ కేసు దర్యాప్తులో కానిస్టేబుళ్లు చిరంజీవి, మల్లేష్, రామకృష్ణ, అరుణాచలం కీలకంగా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. పశువుల దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.



ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి



నారాయణపేట, అక్టోబర్ 5, మీడియా టు డే ప్రతినిధి: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 19 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు, సత్వరం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న గరిష్ట ధర 2,539.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 5):



అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో సోమవారం మొక్కజొన్న గరిష్ట ధర 2,539 రూపాయలు కాగా కనిష్ట ధర 2,259 లభించింది. రైతులు 49 క్వింటాళ్ల పంటను విక్రయానికి మార్కెట్కు తీసుకు వచ్చారని, దళారులను నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ అధికారులు రైతులకు సూచించారు. రైతులు నాణ్యమైన పంటను మార్కెట్కు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని వారు కోరారు.

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో : జి. జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 05



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై, ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 03 దరఖాస్తులు స్వీకరించబడినవి. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండల కేంద్రంలో నార్కోటిక్‌డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

చిన్నంబావి మీడియా టుడే అక్టోబర్ 5



చిన్నంబావి: మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి స్పెషల్ బ్రాంచ్ వారు సోమవారం ప్రత్యేక తనిఖీలునిర్వహించారు. నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో మండలంలోని పలు కిరాణం షాపులలో మెడికల్ షాపులో బేకరీ షాపులో విస్తృతంగా సోదాలుచేపట్టారు.రహదారి వెంట ఉన్న హోటళ్లు, కిరాణా దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఆరా తీశారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదగా కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.తనిఖీల్లో స్పెషల్ బ్రాంచ్ అధికారి గోపాల్, శేఖర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ దేవస్థానం రుద్రారం హుండీ లెక్కింపు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 5 :



పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానం హుండీ సోమవారం లెక్కింపు చేయగా =ం.35,17,163 రూపాయలు ఆదాయం వచ్చింది. అన్నదానం హుండీ ఆదాయం =ం.1,11,149 రూపాయలు రాగా, మొత్తం రూపాయలు =ం.36,28,312 వచ్చినవి. 102 రోజుల హుండీ లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఈవో చీ. లావణ్య, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, సిబ్బంది, సేవా సభ్యులు పాల్గొన్నారు.

దేవస్థానంకు కావలసిన వివిధ వస్తువులు సప్లై పనులు నిర్వాణకు షీల్డ్ టెండర్లు నిర్వహణ

దేవస్థానం ఈవో కొత్తపల్లి వెంకటయ్య, చైర్మన్ తుమ్మల శ్రీనివాస ఆధ్వర్యంలో టెండర్ల నిర్వహణ

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 05



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనశ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆవరణలో సోమవారం రోజు దేవస్థానం నకు అవసరమైన వివిధ వస్తువుల సప్లై, పనుల నిర్వహణ నిమిత్తం సీల్డ్ టెండర్స్ ఉదయం 11:00 గంటలకు నిర్వహించడమైనదని ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య తెలిపారు దేవస్థానం కావలసిన వస్తువుల సప్లై పనుల నిర్వహణకు టెండర్లు ఈ క్రింది విధంగా ఉన్నవి వాల్ పోస్టర్స్, ఇన్విటేషన్ కార్డ్స్ ప్రింటింగ్ – ఎలగందుల లెనిన్ , వలిగొండతడకలు పిండిళ్ళు ండ ఆర్చ్ లు వేయుట – సాయి కిరణ్ , వలిగొండ,టికెట్ పుస్తకాల ముద్రణ వేయుట – వర్ధజా ప్రింటర్స్ , నల్లగొండ,ఎలక్ట్రికల్ డెకరేషన్స్ , మైక్ సెట్స్ ఏర్పాటు ను శివ జ్యోతి సౌండ్స్ , హైదరాబాద్,రోజువారి కూరగాయలు సప్లై గొలుసుల శ్రీనివాస్ , వలిగొండ, రోజువారి పాలు, పెరుగు సప్లై – ఆవుల సాయి మల్లు అర్రూర్, సున్నాలు -- రంగులు వేయుట దొడ్డి కిషన్ రావు చందుపట్ల, ఫ్లెక్సి, బ్యానర్స్ ఫిట్టింగ్ తో సహ – బొమ్మగాని మహేష్ వలిగొండ, ఫై టెండర్ దారులు “లో “ కొటేషన్ ఇవ్వదమైనదని కార్యనిర్వహణాధికారి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి టెండర్స్ నిర్వహణలో దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ , ధర్మకర్తలు కరుణాకర్ రెడ్డి, వెంకటేశం, జంగయ్య, రమేష్, అండాలు, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కృషితో విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు

మహమ్మద్ గౌస్‌పల్లి పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి- సర్పంచ్ పసుల కార్తీక్

మల్లంపల్లి అక్టోబర్ 05 (మీడియా టుడే)



మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్‌పల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ పసుల కార్తీక్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి అభ్యున్నతికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీతో పాఠశాలల్లో సమానత్వ భావన పెంపొందడంతో పాటు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సిస్టమ్ పెట్టకుండా కమిటీ పర్యటనలెందుకు..?

కాలయాపనపై ఉద్యమకారుల ఆగ్రహం



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 5): తెలంగాణ ఉద్యమకారుల సమస్య పరిష్కారానికి ఆన్‌లైన్ దరఖాస్తు విధానం ఏర్పాటు చేయకుండా కమిటీ పెద్దలు సూరత్, ముంబై అంటూ పర్యటనలు చేయడం ఎందుకని నాగర్ కర్నూల్ జిల్లా టీజేఏసీ నేత కల్ముల నారయ్య, ఉద్యమకారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే దేశంలో ఎక్కడ ఉన్న ఉద్యమకారులైనా సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని. అలాంటి సరళమైన విధానాన్ని ఏర్పాటు చేయకుండా కమిటీ పేరుతో పర్యటనలు చేయడం సమస్యను పరిష్కరించడానికి కాకుండా కాలయాపన చేయడానికే అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని.కమిటీ పని పరిష్కారం చూపడమా? లేక సమస్యను మరింత సాగదీయడమా? అని ఉద్యమకారులు నిలదీస్తున్నారు. కోడిగుడ్డుపై ఈకలు పుట్టించి వాటిని పీకే ప్రయత్నం చేసినట్టుగా, అసలు సమస్యను పరిష్కరించకుండా చిన్నచిన్న అంశాల చుట్టూ కమిటీ తిరుగుతోందని విమర్శిస్తున్నారు. గత ముఖ్యమంత్రి పదేళ్లపాటు ఉద్యమ కారులను ఉపయోగించుకున్నా వారికి న్యాయం చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా మూడేళ్లుగా ఉద్యమకారుల సమస్యపై కాలయాపన చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కమిటీ పర్యటనలు, సమావేశాల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని ప్రారంభించి, అర్హులైన తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జక్క బాలకిష్టయ్య, రాజేందర్, కిరణ్పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెల్దండ కృష్ణారెడ్డి నియామకం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 05

యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు డా.సుర్కంటి శ్రీధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నం బాలరాజు ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో జిల్లా కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఉప సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెల్దండ కృష్ణారెడ్డి నియామకం చేశారు. వెల్దండ కృష్ణారెడ్డి వలిగొండ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ పదవి బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లా కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులకు జిల్లా ఉపసర్పంచ్ ఫోరం కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ ఈ నా నియామకానికి సహకరించిన జిల్లాలోని ప్రతి గ్రామ ఉపసర్పంచ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు అందజేయడం. ఉప సర్పంచ్ గా జిల్లా కమిటీ సభ్యులుగా ఉపసర్పంచ్ లకు జిల్లాలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉండి వారి సమస్యలను బాధ్యతయుతంగా పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఉపసర్పంచ్ ల హక్కుల కోసం పోరాటం చేసే విధంగా కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా బాధ్యులను నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు అందజేయడం. ఉప సర్పంచ్ గా జిల్లా కమిటీ సభ్యులుగా ఉపసర్పంచ్ లకు జిల్లాలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా



నేను అందుబాటులో ఉండి వారి సమస్యలను బాధ్యత యుతంగా పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఉపసర్పంచ్ ల హక్కుల కోసం పోరాటం చేసే విధంగా కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా బాధ్యులను నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

‘బతుకమ్మ’ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి

18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 05: తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకత గాంచిన ‘బతుకమ్మ’ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు.ఈ సందర్భంగా ఈనెల 18 వ తేదీన ‘సద్దుల బతుకమ్మ’ను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు సీఎస్ తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని ఆయన వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని సీఎస్ అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జిహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) తదితరులు పాల్గొన్నారు.

రూ.23.35 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పుష్కరాల పనులు, రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలు, ఆరోగ్య ఉపకేంద్రాలకు శ్రీకారం

రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) అక్టోబర్ 05, 2026

జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు సోమవారం శంకుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి దాదాపు రూ.23.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి శంకుస్థాపనలు చేశారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించిన రహదారుల నిర్మాణ పనులతో పాటు రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాల యాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు సంబంధించిన నిర్మాణ పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు అందించేందుకు చేపడుతున్న ఈ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపట్టనున్నారు.జిల్లా పర్యటనకు సోమవారం ఉదయం నిర్మల్ చేరుకున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు డి.ఎస్. లోకేష్‌కుమార్, రాజీవ్‌గాంధీ హనుమంతు, వి.పి. గౌతమ్‌లకు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు ఘన స్వాగతం పలికారు.మంత్రులు, ఉన్నతాధికారులకు కలెక్టర్ భవేశ్ మిశ్రా పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అక్కడి నుంచి మంత్రులు, ఉన్నతాధికారులు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, రాజర్షి షా, హరిత, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, ఆర్ ఎస్ చిత్రు, చంద్రయ్య,



రాములు, దేవిడ్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఉట్నూర్ ఐ టి డి ఎ పి ఓ మంద మకరందు, సబ్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం

భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నిర్మల్ జిల్లా (మీడియా టుడే) అక్టోబర్ 05, 2026



రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించి, తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు .సోమవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నివసిస్తున్న అర్హులైన పేదల ందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల్లో నివసిస్తున్న సుమారు 72 వేల నుంచి 73 వేల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టగా, రెండో దశలో మరో రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ సంబంధిత సమస్యల కారణంగా ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోకుండా, పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సూచించారు. అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రస్థాయిలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. గతంలో సుమారు 125 ఏళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ప్రస్తుతం వచ్చే ఏడాదిన్నరలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భూ సర్వే పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మనిషికి ఆధార్ ఎలాగో ప్రతి భూ కమతానికి భూధార్ రూపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకు ంటోందన్నారు. భూముల సమగ్ర సర్వేతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా చూడవచ్చని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.సర్వేను మరింత సమర్థవంతంగా నిర్వహి ంచేందుకు అవసరమైన అదనపు సామగ్రిని సమకూరుస్తామని తెలిపారు. యువ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. భూ సర్వేలో పనిచేయడం ద్వారా అధికారులకు క్షేత్రస్థాయి పరిపాలనపై మంచి అవగా హనతో పాటు భవిష్యత్తులో తమ సర్వీసులో ఉపయోగపడే అనుభవం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు.మ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సర్వేను దశలవారీగా నిర్వహించి, ప్రతి భూ కమతానికి ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ (ఎల్‌పీఎం) నంబర్ కేటాయించే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలను నమోదు చేసి, భూ హక్కులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు

అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా పరిపాలన ఉండాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి బలమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, సంబంధిత అధికారులు తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే ఒక గ. భూ సర్వే ఒక గొప్ప అవకాశమని మంత్రి పేర్కొన్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని, నిర్దేశిత గడువులోగా సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

మల్లంపల్లిలో బీజేపీలో యువకుల భారీ చేరిక



మల్లంపల్లి, అక్టోబర్ 5 (మీడియా టుడే):

మల్లంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి ముఖ్య సమావేశం సోమవారం మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి జినుకల కృష్ణాకర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణాకర్ రావు మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ తిరిగి పట్టభద్రుల ఓట్ల నమోదుకు కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం శ్రీనగర్, మాన్‌సింగ్ తండాకు చెందిన అజ్మీర తిరుపతి, ఇస్లావత్ సోమన్న, భూక్య మోహన్, అజ్మీర సంతోష్ కుమార్, మాలోత్ యాకూబ్, మాలోత్ రమేష్, బానోత్ సుమన్, మాలోత్ సంతోష్, గుగులోత్ కిరణ్ తదితర యువకులు బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.పార్టీలో చేరిన యువకులకు జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి జినుకల కృష్ణాకర్ రావు, మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం యువకులతో కలిసి నాయకులు జై శ్రీరామ్ నినాదాలు చేశారు.అలాగే సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మల్లంపల్లి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండిగా వెంకన్న, గాదాం కుమార్, కత్తి హరీష్, బొమ్మ రతి, సారన్న, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, గూడెల్లి కొమురెల్లి, కనుకుంట్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగా రాజు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ బాలాజీ, రేగురి రాజిరెడ్డి, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, బొమ్మరావేణా అజయ్, రాచర్ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి145 దరఖాస్తులను అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 05 :

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 145 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇక నుండి కొత్త కలెక్టరేట్ లో "ప్రజావాణి" ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే వారం నుండి నూతన కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం నుండి నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజావాణి కార్యక్రమం అక్కడే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

డ్రైనేజీ, కలుషిత నీటి సమస్యల పరిష్కారానికి వినతిపత్రం

కూకట్‌పల్లి, అక్టోబర్ 5, (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గం 4వ ఫేజ్‌లోని ఎల్ఐజీ ఫ్లాట్స్‌లో నెలకొన్న డ్రైనేజీ, కలుషిత మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర అడ్వకేట్ సోమవారం వాటర్ బోర్డు డీజీఎం త్రినాథరావుకు వినతిపత్రం అందజేశారు .దీనిపై స్పందించిన డీజీఎం వెంటనే సిబ్బందిని సమస్యాత్మక ప్రాంతానికి పంపించి పరిశీలించారు. సమస్యలను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని జనసేన నాయకులు పేర్కొన్నారు.

"కొత్త కలెక్టరేట్ లో ఊడి పడిన సీలింగ్ " పేరుతో సోషల్ మీడియాలో వస్తున్న వార్త పై ఖండన?

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 05 :

కరీంనగర్ "కొత్త కలెక్టరేట్లో ఊడిపడిన సీలింగ్ " అంటూ సోషల్ మీడియాలో కొన్ని సోషల్ మీడియా లో ప్రసారం చేస్తున్న అసత్యపు వార్తలను కలెక్టరేట్ అధికారులు ఖండించారు. సోషల్ మీడియాలో చూపిస్తున్న దృశ్యాలు పాత కలెక్టరేట్ ఆడిటోరియానికి సంబంధించినవని వెల్లడించారు. సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన దృశ్యాలు కొత్త కలెక్టరేట్ కు సంబంధించినవి కావని, ప్రసారమైన వార్తలు పూర్తిగా అసత్యమని అన్నారు సత్య దూరమైన ఇలాంటి వార్తలు ప్రసారం చేయవద్దని కలెక్టర్ కోరారు.

విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

- సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

అక్కన్నపేట విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యం, చురుకుదనం, విద్యా సామర్థ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అల్పాహార కార్యక్రమం అభినందనీయమని గ్రామ సర్పంచ్ మాలోతు మణి, డీసీసీ కార్యదర్శి భాస్కర్ నాయక్ అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బొల్లం శ్వేత ఆధ్వర్యంలో విద్యార్థుల అల్పాహారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టికమైన అల్పాహారంతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం వల్ల వారు ఆరోగ్యంగా, ఉత్సాహంగా చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్ రమా, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీయుడబ్ల్యూ జె హెచ్ నారాయణఖేడ్ అధ్యక్షుడిగా అమృతం

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని నాయకుల పిలుపు

నారాయణఖేడ్, అక్టోబర్ 5:



నారాయణఖేడ్ నియోజకవర్గ టి యు డబ్ల్యూ జె హెచ్ (ఖఖజెజీఎ-143) నూతన అధ్యక్షుడిగా అమృతం ఎన్నికయ్యారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని స్వర్ణకారుల భవనంలో నిర్వహించిన సంస్థ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల సాధనతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు, రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్, ఇండియా కూటమి నేతల డిమాండ్

తొర్రూరు, అక్టోబర్ 5 (మీడియా టుడే)

'ఓటు చోరీ' ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా తొర్రూరులో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇండియా కూటమి పిలుపుతో సీపీఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ,బీఎస్పీ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఓటరుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎవరూ హరించలేరన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనికి బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని కోరారు.దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లు తొలగించారంటూ వారు ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అడుగుతున్న వివరాలు దేశంలోని సంచార జాతులు, వలస జీవుల పరిస్థితులకు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. ఒకే చోట స్థిర నివాసం లేని వారు సంబంధిత ఫారాలను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఎంతో కీలకమైందని, జీవించి ఉన్న ఓటరు తన ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి రాకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండిస్తూ, చెల్లని నమోదులను తొలగించేందుకు ఈ ప్రక్రియ అవసరమని పేర్కొంటోంది.నిరసన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్‌కుమార్, వైస్ చైర్మన్ రజని సోమశేఖర్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరు రవీంద్రాచారి, ముద్దసాని



సురేష్, తమ్మెర విశ్వేశ్వరరావు,కొత్తపల్లి రవి,ఎండీ ఖలీల్, ఆనేపురం వెంకన్న,మేకల కుమార్, దొంగరి శంకర్, జూలూరు జగన్, జక్క మహబూబ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, ధర్మారపు కిరణ్, బిజ్జాల అనిల్, ఓమా బిక్షపతి, అశోక్, సాయన్న, మహేందర్‌తో పాటు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఇండియా కూటమి, బీఎస్పీ, మైనార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా,అక్కన్న పేట మండలం కేశవాపూర్ గ్రామంలో భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతిలి క్షేత్రస్థాయిలో పరిశీలించారు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వత పరిష్కారం అందించడం కోసం భూ భారతి రీ సర్వే చేపట్టిందని తెలిపారు. ముందుగా రెవెన్యూ, సర్వే గ్రామ సరిహద్దులు సర్వే చేసాక, ప్రభుత్వ స్థలాలకు గుర్తించి వాటి చుట్టూ హద్దులు పాతాళని ఆదేశించారు. భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రీ సర్వే వేగంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి, 6, 7 లక్షలతో రోవర్స్ అధునాతన యంత్రాలు కొనుగోలు చేస్తున్నట్లు తద్వారా సర్వే వేగంగా పూర్తవుతుందని తెలిపారు.రీ-సర్వే ప్రక్రియ గూర్చి రైతులతో మాట్లాడారు. రీ సర్వే వలన శాశ్వత పరిష్కారం లభిస్తుంది అంటే తప్పనిసరిగా అధికారులకు అన్ని విధాల రైతులు, భూ హక్కుదారులు సహకరిస్తామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్, సర్వే అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీచేయనైనది.

"కంటికి రెప్పలా ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం సురక్షితంగా ఇళ్లకు చేరుకుందాం"

- సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

నిన్న కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ గారు సందర్శించి, ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. అనంతరం ఘటనపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్సైస్టేఓ ను ఆదేశించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే, అత్యధిక ప్రమాదాలు వాహనదారుల అజాగ్రత్త, త్రిపుల్ రైడింగ్ మరియు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని సీపీ రష్మి పెరుమాళ్ గారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు కోలుకోలేని విషాదాన్ని మిగులుస్తోందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని కోరుతూ సీపీ గారు ఈ క్రింది సూచనలు చేశారు:1. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా నాణ్యమైన హెల్మెట్ తప్పక ధరించాలి. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు పోతున్నాయని స్పష్టం చేశారు.2. బైక్‌పై ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించడం చట్టరీత్యా నేరం. త్రిపుల్ రైడింగ్ చేయడం వల్ల వాహన నియంత్రణ కోల్పోయి తీవ్ర ప్రమాదాలు జరుగుతాయని, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ త్రిపుల్ రైడింగ్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు.3. వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం, అతి వేగంగా వెళ్లడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్యపు పనులు ప్రాణాలకే ముప్పు తెస్తాయి. ప్రయాణంలో పూర్తి దృష్టి డ్రైవింగ్‌పైనే ఉంచాలని సూచించారు.4. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. మద్యం మత్తులో వాహనాలు నడిపి సొంత ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని హెచ్చరించారు.5. రహదారులు, జాతీయ రహదారులపై ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేదా హజార్డ్ లైట్లు లేకుండా వాహనాలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని, అటువంటి వాహనాలపై భారీగా జరిమానాలు విధిస్తామని తెలిపారు.6. జాతీయ రహదారులు మరియు ప్రధాన రహదారులను దాటేటప్పుడు పాదచారులు తీవ్ర జాగ్రత్త వహించాలి. నిర్దేశిత ప్రదేశాల్లోనే రోడ్డు దాటాలని, ఇరువైపులా చూసుకుని జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.7. వాహనాలను



వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. వాహనదారులు వేగ పరిమితులను ఖచ్చితంగా పాటిస్తూ, తోటి వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రయాణించాలని సీపీ రష్మి పెరుమాళ్ గారు సూచించారు.త్వరగా వెళ్లడం కంటే సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ముఖ్యమని, ట్రాఫిక్ నిబంధనల పాటింపును రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షిత ప్రయాణం కోసం పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు

హెచ్‌సియులో టిఎస్ఆర్‌టిసి వర్కర్స్ ఎన్నికల ప్రచారం

ముఖ్య అతిథులుగా హాజరైనా ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 5:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బస్సు డిపోలో తెలంగాణ ఆర్.టి.సి వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిపో యూనియన్ సభ్యులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు.వీరితో పాటు టి ఎం యు ప్రధాన కార్యదర్శి ఈ. అశ్వత్థామ రెడ్డి , టి డబ్ల్యూ యు ఆర్టీసీ ప్రెసిడెంట్ శ్రీ మొగుల్ల రాజిరెడ్డి , టి.ఎం.యు ప్రెసిడెంట్ శంకర్ , డిపో చైర్మెన్ బాలయ్య, డిపో సెక్రటరీ వై.ఎస్. బసప్ప , డిపో ప్రెసిడెంట్ టి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ఆర్.టి.సి వర్కర్స్ యూనియన్ ను గెలిపించాల్సిన అవసరం ఉంది. రాబోయే 09 అక్టోబర్ 2026 న జరగనున్న యూనియన్ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్.టి.సి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు.అనంతరం కార్మికులందరూ బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, బీమన్ శ్రీను, తెలంగాణ ఆర్.టీ.సీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, చీఫ్ అడ్వైసర్ లు మహేష్ గౌడ్, ప్రసాద్, ట్రెజరర్ రవి కుమార్, కమిటీ మెంబర్స్ రవి, మల్లేశం, ఏం శ్రీశైలం, నర్సింలు, శ్రీశైలం, అనిల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తొర్రూర్ డిపో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

తొర్రూర్,అక్టోబర్ 5 (మీడియా టుడే)

తొర్రూర్ డిపో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ – ఐక్య కూటమి బాణం గుర్తు అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని, ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని ప్రతినిధులు ఎమ్మెల్యేని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ వర్కర్స్ యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఘన విజయం సాధించి విజయకిరీటం ఎగరవేయాలని, తమ తరపున మరియు ప్రభుత్వ తరపున సంపూర్ణ మద్దతు, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ తొర్రూరు డిపో గౌరవ అధ్యక్షులు పెదగాని సోమన్న,సీనియర్ చీఫ్ అడ్వైజర్ మల్లికార్జున్, చైర్మన్ పద్మయ్య, ప్రెసిడెంట్ బి.కె. స్వామి, కార్యదర్శి రవీందర్ మరియు మహిళా విభాగం సెక్రెటరీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మారుతి నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

కాలనీవాసుల సమస్యకు స్పందన

కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో పనులు ప్రారంభం



అమీన్పూర్, అక్టోబర్ 5 (మీడియా టుడే):

బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్‌లో కాలనీవాసుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డిని కోరగా, ఆయన సమస్యను పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు మంజూరయ్యేలా శశిధర్ రెడ్డి కృషి చేశారు. మంజూరైన పనులను సోమవారం కాలనీవాసులతో కలిసి శశిధర్ రెడ్డి ప్రారంభించారు.సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

కలెక్టర్‌ను కలిసిన వెంకటాపూర్ జర్నలిస్టులు

సానుకూలంగా స్పందించిన కలెక్టర్




ములుగు, అక్టోబర్ 5 (మీడియా టుడే):

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వెంకటాపూర్ మండల జర్నలిస్టులు ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే వాసుదేవరావును కోరారు. ఈ మేరకు సోమవారం ములుగు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గత కొన్నేళ్లుగా మీడియా రంగంలో కొనసాగుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నామని జర్నలిస్టులు కలెక్టర్‌కు వివరించారు. నాలుగేళ్లుగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ శివారులోని రెవెన్యూ భూమిలో గుడిసెలు వేసుకుని మోకా మీద ఉన్నామని తెలిపారు. తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టుల విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఇంటి స్థలాల అంశంపై పూర్తి నివేదిక అందించాలని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీకి కలెక్టర్ సూచించినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కు వెంకటాపూర్ జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో జర్నలిస్టులు బేతి సతీష్ యాదవ్, ఒద్దుల మురళీ, పిల్లలమర్రి శివ, గునిగంటి హరీష్, మామిడిశెట్టి ధర్మతేజ తదితరులు ఉన్నారు.

పట్టపగలే చోరీ.. బంగారం, నగదు అపహరణ

ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడిన దొంగ.. బైక్ వదిలి పరార్



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 05)

జోగులాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండలం,పెద్ద చింతరేవుల గ్రామంలో పట్టపగలే చోరీ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తంబాళి నాగరాజు ఇంట్లోకి గుర్తుతెలియని దొంగ చొరబడి బంగారు ఆభరణాలు, నగదును అపహరించినట్లు సమాచారం.స్థానికుల సమాచారం మేరకు.. ఇంట్లోకి ప్రవేశించిన దొంగ సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.90 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. చోరీ జరుగుతున్న సమయంలో స్థానికులు అక్కడికి రావడాన్ని గమనించిన దొంగ భయంతో అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.పారిపోయే క్రమంలో దొంగ తన వెంట తెచ్చుకున్న బైక్‌ను ఇంటి ముందే వదిలేసి వెళ్లినట్లు తెలుస్తోంది.విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు సమాచారం.ఇంటి పరిసరాలను పరిశీలించిన పోలీసులు చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. దొంగ వదిలి వెళ్లిన బైక్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.చోరీకి సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

మృతుల కుటుంబాలకు భోస్లే నారాయణ్ రావు పటేల్ పరామర్శ.

- ఝరి (బి) గ్రామంలో విషాద ఘటనలు.కుటుంబాలకు మనోధైర్యం.

తానూర్ అక్టోబర్ 05 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



ఝరి (బి) గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన గాడెమొల్ల రుక్మాబాయి, గురాల భోజన్న, తవాల్‌వాడ్ సాయన్న కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనోధైర్యంతో ముందుకు సాగాలని భరోసా కల్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ కమలాబాయి బాబన్న, ఉప సర్పంచ్ వాగ్మారే స్వప్న అనిల్, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని మృతుల కుటుంబాలను పరామర్శించారు.

రామంతాపూర్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ డీజీపీని కోరిన బండారి

- 3 లక్షలకు పైగా జనాభా.. పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్న ఎమ్మెల్యే

- తాత్కాలికంగా వార్డు కార్యాలయంలో స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5: రామంతాపూర్‌లో ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్‌ను కోరారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో ఆయనను కలిసి నియోజకవర్గంలోని శాంతిభద్రతలు, పోలీస్ సేవలపై పలు అంశాలను వివరించారు.రామంతాపూర్ పరిధిలో 3 లక్షలకు పైగా జనాభా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత పోలీస్ వ్యవస్థపై భారం పెరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్‌తో పాటు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని, శాశ్వత భవనం ఏర్పాటయ్యే వరకు రామంతాపూర్ వార్డు కార్యాలయంలో తాత్కాలికంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉప్పల్ పరిధికి పోలీస్ స్టేషన్‌ను తీసుకురావడంలో సహకరించిన డీజీపీకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రామంతాపూర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని డీజీపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో "పరీక్షల శిక్షణ కేంద్రం" ప్రారంభం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 05 :

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని "పరీక్షల శిక్షణ కేంద్రం" (సెంటర్ ఫర్ కంపిటిటివ్ ఎగ్జామ్స్) ను ఈరోజు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో కో-ఆర్డినేటర్ గా డాక్టర్ ఎన్. వి. శ్రీరంగా ప్రసాద్ తో కలిసి ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ మార్గదర్శకత్వం అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని, అన్ని రకాల సౌకర్యాలతో ఈ సెంటర్ ని ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ , పెద్దపెల్లి పాల్గొని విద్యార్థులకు ప్రత్యేకమైన అవకాశాలు కల్పించి ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే మంచి అకాడమిక్ వాతావరణం కావాలని దీనికోసం మంచి నిపుణులను తీసుకువచ్చి తరగతులు నిర్వహిస్తామని వారి శిక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో అంకితభావంతో వీటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథులుగా డాక్టర్ డి. హరికాంత్ విసి ఓఎస్‌డీ, ప్రొఫెసర్ కె. పద్మావతి ప్రిన్సిపాల్, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ అండ్ లా కళాశాల, డాక్టర్ ఎస్. రమాకాంత్ ప్రిన్సిపాల్, సైన్స్ కళాశాల, ఈ సెంటర్ కో కో-ఆర్డినేటర్లుగా డాక్టర్ డి. విజయప్రకాష్ ఇంగ్లీష్ విభాగం, డాక్టర్ డి. విజయ్ కుమార్ కెమిస్ట్రీ విభాగం పాల్గొని ఈ శిక్షణ కేంద్రం ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు, సరైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు .కలిసిఘనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాల యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని "పరీక్షల శిక్షణ కేంద్రం" (సెంటర్ ఫర్ కంపిటిటివ్ ఎగ్జామ్స్) ను ఈరోజు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో కో-ఆర్డినేటర్ గా డాక్టర్ ఎన్. వి. శ్రీరంగా ప్రసాద్ తో కలిసి ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించి మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ మార్గదర్శకత్వం అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని, అన్ని రకాల సౌకర్యాలతో ఈ సెంటర్ ని ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపెల్లి గారు పాల్గొని విద్యార్థులకు ప్రత్యేకమైన అవకాశాలు కల్పించి ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే మంచి అకాడమిక్ వాతావరణం కావాలని దీనికోసం మంచి నిపుణులను తీసుకువచ్చి తరగతులు నిర్వహిస్తామని వారి శిక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో అంకితభావంతో వీటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథులుగా డాక్టర్ డి. హరికాంత్ విసి ఓఎస్‌డీ, ప్రొఫెసర్ కె. పద్మావతి ప్రిన్సిపాల్, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ అండ్ లా కళాశాల, డాక్టర్ ఎస్. రమాకాంత్ ప్రిన్సిపాల్, సైన్స్ కళాశాల, ఈ సెంటర్ కో కో-ఆర్డినేటర్లుగా డాక్టర్ డి. విజయప్రకాష్ ఇంగ్లీష్ విభాగం, డాక్టర్ డి. విజయ్ కుమార్ కెమిస్ట్రీ విభాగం పాల్గొని ఈ శిక్షణ కేంద్రం ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు, సరైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.కలిసి ఘనంగా ప్రారంభించారు.

ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీ, ఎస్సీలకు అవకాశం ఇవ్వాలి

ఓబీసీల ఆత్మీయ సమ్మేళనంలో జాతీయ

బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 5

హైదరాబాద్,రాబోయే శాసన మండలి ఎన్నికల్లో అణగారిన వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓబీసీల ఆత్మీయ సమ్మేళనం'లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాలు సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయని, అందుకే ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రత్యేకించి మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని ఎస్సీ వర్గాలకు కేటాయించే అంశాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు."రాజకీయ ప్రాతినిధ్యం అనేది కేవలం ఒక అవకాశం కాదు.. అది సామాజిక న్యాయానికి కొలమానం" అని పేర్కొన్న ఆయన, శాసన నిర్ణయాలు జరిగే వేదికల్లోనూ ఈ వర్గాలకు తగిన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిశ్రా జ్ఞానేశ్వర్‌ను తొలగించి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి



దేశవ్యాప్తంగా తొలగించిన మూడు కోట్ల ఓట్లను పునరుద్ధరించాలి: చిరంజీవి ఇండియా కూటమి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ఎలాంటి కారణాలతోనైనా అర్హులైన ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం సరికాదన్నారు.మిశ్రా జ్ఞానేశ్వర్‌ను తక్షణమే తొలగించాలని, ఓటరు జాబితాల నుంచి తొలగించిన అర్హులైన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుమారు మూడు కోట్ల ఓట్లు తొలగించబడ్డాయని, వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని చిరంజీవి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు.చిరంజీవిఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌సంగారెడ్డి జిల్లా కన్వీనర్

అబద్దాలకోరు కేటీఆర్ -సొంత కుటుంబానికి ఇల్లు లేదనడం విడ్డూరం

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 05 :

కేటీఆర్ కుటుంబం మొత్తం కలిసి ఉండేందుకు నివాసయోగ్యమైన ఇల్లు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పడం ముమ్మాటికీ అబద్ధమని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించిన ఓటర్ల వివరాలతో కేటీఆర్ అబద్ధాల కోరు అన్న విషయం తేటతెల్లమైందని విమర్శించారు.ఇంత నిస్సిగ్గుగా మాట్లాడటం కేటీఆర్‌కే చెల్లిందని కవ్వంపల్లి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎంతో మంది ప్రజలకు సొంతంగా నివాసయోగ్యమైన ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో.. తమ కుటుంబానికి కూడా సరైన ఇల్లు లేదని కేటీఆర్ చెప్పడం చూసి తెలంగాణ సమాజం నివ్వెరపోయిందన్నారు.బీఆర్ఎస్ పాలకులు ప్రజా ఆస్తులను కొల్లగొట్టి సొంత ఆస్తులను పెంచుకోవడంపైనే దృష్టి పెట్టారని కవ్వంపల్లి ఆరోపించారు. పదేళ్ల పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వడం చేతకాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, ప్యాక్స్ చైర్మన్లు గోపగాని బసవయ్యగౌడ్, కాజల్ మహేష్, కీసర సంపత్, ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,పార్టీ నాయకులు ఉప్పుగల్ల మల్లారెడ్డి, గొట్టే మధు, మధుకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భారీ చేయూత!

రూ.2,00,016 విరాళం అందించిన బీరంగూడ నివాసితులు ఎరుకల ప్రభాకర్ కుటుంబం



బీరంగూడ, అక్టోబర్ 5 (మీడియా టుడే):

బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా బీరంగూడ నివాసితులు ఎరుకల ప్రభాకర్ కుటుంబం ఆలయ నిర్మాణానికి రూ.2,00,016 భారీ విరాళాన్ని అందించి తమ భక్తిని, దాతృత్వాన్ని చాటుకున్నారు.ఆలయ నిర్మాణం కోసం అందించిన విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొల్లూరు మల్లేష్, రాజ మల్లేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఉదారంగా సహకరించిన ఎరుకల ప్రభాకర్ కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు అభినందించారు.అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు, దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కుతాడి అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భారీ చేయూత!

రూ.2,00,016 విరాళం అందించిన బీరంగూడ నివాసితులు ఎరుకల ప్రభాకర్ కుటుంబం

బీరంగూడ, అక్టోబర్ 5 (మీడియా టుడే):

బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా బీరంగూడ నివాసితులు ఎరుకల ప్రభాకర్ కుటుంబం ఆలయ నిర్మాణానికి రూ.2,00,016 భారీ విరాళాన్ని అందించి తమ భక్తిని, దాతృత్వాన్ని చాటుకున్నారు.ఆలయ నిర్మాణం కోసం అందించిన విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొల్లూరు మల్లేష్, రాజ మల్లేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఉదారంగా సహకరించిన ఎరుకల ప్రభాకర్ కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు అభినందించారు.అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు, దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఎరుకల ప్రభాకర్ కుటుంబంపై శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని, ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు భక్తులు, దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

"కాకా" వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

హుస్నాబాద్‌లో ఘనంగా "కాకా" 97వ జయంతి వేడుకలు



పిట్టల క్రాంతి కుమార్
మీడియా టుడే సిద్దిపేట జిల్లా

పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాజీ కేంద్రమంత్రి, సి డబ్ల్యూ సి సభ్యులు, తెలంగాణ ఉద్యమకారులు దివంగత "కాకా" వెంకటస్వామి సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఆయన 97వ జయంతి సందర్భంగా హుస్నాబాద్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి, "కాకా" చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా వెంకటస్వామి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. పెద్దపల్లి ఎంపీగా పలుమార్లు గెలిచిన ఆయన కేంద్రంలో జౌళి, కార్మిక శాఖల మంత్రిగా పనిచేశారని తెలిపారు. చేనేత, బీడీ కార్మికుల సంక్షేమంతోపాటు తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలోనూ ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు.మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ.. హుస్నాబాద్‌లో వీవర్స్ కాలనీ, బీడీ కార్మికుల కాలనీ ఏర్పాటుకు కాకా వెంకటస్వామి కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని, భావితరాలకు ఆయన సేవలు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను చేర్చాలని కోరారు.మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాకా వెంకటస్వామి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన కుటుంబ సభ్యులు కూడా ప్రజాసేవ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కేశవేణి రమేష్, గోపగోని శోభన్ గౌడ్, వైద్యం కిరణ్ ప్రసాద్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, పూజారి వరప్రసాద్, బూరుగు లత, కోఆప్షన్ సభ్యురాలు భూక్య సరోజన, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణ స్వామి, గురాల సంజీవరెడ్డి, చెన్నవేని విద్యాసాగర్, సావుల రాజయ్య,పూదరి శ్రీనివాస్, గట్టు రాములు, కోడం ప్రభాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామం



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించబడినది. లింగగిరి శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయ చైర్మన్ గా నాగమళ్ల రమ్యవీరబాబు గారిని నియమించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి గారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు గారు హుజూర్నగర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ గారు హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి గారు, హుజూర్ మాజీ జడ్పిటిసి హఫీజనిజాముద్దీన్ గారు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ గారు లింగగిరి గ్రామ ఉపసర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చల్లమల్ల సతీష్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లమల్ల రాఘవయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరూ నూతన ధర్మకర్తల మండల కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆలయ అభివృద్ధి జరిపించాలని తెలియజేశారు.

ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య సస్పెండ్..!

పలు అవినీతి, అక్రమ ఆరోపణల నేపథ్యంలో చర్యలు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,అక్టోబర్ 05:

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ (మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా)ఎల్బీ నగర్ జోన్, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఆయనపై వచ్చిన పలు అవినీతి, అక్రమ ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

కొన్ని రోజుల క్రితం కృష్ణయ్యను సస్పెండ్ చేసేందుకు చర్యలు ప్రారంభమైన సమయంలో ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు సమాచారం. అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి తిరిగి విధుల్లో చేరిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ వేటు పడినట్లు తెలుస్తోంది.కృష్ణయ్యపై వచ్చిన ఆరోపణలు, సంబంధిత వ్యవహారాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

పేదల వైద్య సాయం కోసం సహాయ నిధి దరఖాస్తులు వేగవంతం చేయాలి

- ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి వేముల శ్రీనివాస్‌ను కలిసిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- అర్హులకు సకాలంలో ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5:

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరయ్యే వైద్య ఆర్థిక సాయానికి సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి వేముల శ్రీనివాస్‌ను కలిశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన ఆర్థిక సాయం, దరఖాస్తులు, పెండింగ్ సమస్యలపై చర్చించారు.అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య చికిత్సల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల పరిశీలన, మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అలంపూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి 2009 వరద బాధితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు అక్టోబర్ 05



గద్వాల జిల్లాలోని అలంపూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, 2009 నాటి వరద బాధితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అలంపూర్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో" సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅలంపూరు పరిసర ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,ఇక్కడ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు,ముఖ్యంగా విద్యార్థినీలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు అదేవిదంగా 2009 వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన బాధితులకు ఇప్పటివరకు ఇళ్ల పట్టాలు అందకపోవడం విచారకరమని, ప్రభుత్వం స్పందించి ఇళ్ల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడిసి కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ గౌరవ సలహాదారులు ఆంజనేయులు కమిటీ ప్రతినిధులు రజిని బాబు ముస్తఫా సురేష్ సంజీవ నాయుడు విజయ్ రెడ్డి వెంకట స్వామి పాండు వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం కుమ్మరి గ్రామ కమిటీ ఎన్నిక



అనంతగిరి అక్టోబర్ 5 మీడియా టుడే-:

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో టీఆర్‌కేఎస్ కుమ్మరి గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు చలిగంటి రామారావు అధ్యక్షతన, జిల్లా కో-కన్వీనర్ బాడిషా రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చలిగంటి రామారావు మాట్లాడుతూ కుమ్మరి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, కుల సభ్యుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. బాడిషా రామారావు మాట్లాడుతూ సంఘ సభ్యులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అవకాశాలపై అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని అన్నారు.గౌరవ అధ్యక్షుడిగా సిద్దపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా కొలిచలం వెంకటేశ్వర్లు (చిన్ని), ఉపాధ్యక్షుడిగా కొలిచలం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిద్దేపల్లి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా గుడిమెట్ల విజయ్, కోశాధికారిగా సిద్దేపల్లి బాబు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పాలబిందెల కనకయ్య, గుడిమెట్ల ఉపేందర్, కొలిచలం రాజశేఖర్, కొలిచలం బ్రహ్మం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు సిలువేరు నరసింహారావు, చలిగంటి మురళి, కొలిచలం శ్రీనివాస్, కొలిచలం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 05

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

నవంబర్ చివరి వరకు రైతులకు వారబందు పద్ధతిలో రైతులకు నీటి సరఫరా అందజేస్తాం

లిరైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా కృషి చేస్తాం



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (అక్టోబర్ 05)

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు .నీటిపారుదల శాఖ అధికారులతో పాటు విద్యుత్ శాఖ పోలీస్ శాఖ అధికారులతో కూడా సమీక్ష సమావేశం నిర్వహించరూ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నీటిని సరైన క్రమంలో వాడుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులతో సమన్వయం చేసుకోని వర్షాభావ స్థితిని,ఎల్నినో ప్రభావాన్ని రైతులకు వివరించి సాగునీటి వినియోగం గురించి తెలిపాలని కోరారు. వర్షాలు లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు రోజు రోడ్లు ఎక్కడంతో పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది కాబట్టి రిజర్వాయర్ లో ఉన్న నీళ్లను రైతులకు ఉపయోగ పడే విదంగా సాగునీటిని విడుదలకు ప్రయత్నించడం జరుగుతుందనరు వారబందు పద్ధతి క్రమంలో రైతులకు నీళ్లను విడుదల చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు సహకరించాలని అధికారులతో రైతుల సహకరించినప్పుడే చివరి ఆయకట్టు వరకు,నీళ్ళు అందజేయడానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు రిజర్వాయర్లో నిలువ ఉన్న నీటిని వార పద్ధతుల ద్వారా రైతులకు అందించే విధంగా రైతులకు నవంబర్ వరకు వార పద్ధతి ద్వారా నీళ్లను అందించే విధంగా కృషిచేసి రైతులు పండించిన పంటకు ఎలాంటి నష్టం జరగకుండా రైతులకు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చే విధంగా సాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు సంఘాల రిజర్వాయర్ నీళ్లు నింపడం వల్ల గద్వాల టౌన్ ప్రజలకు తాగునీటి కి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు నీరు ఎక్కువ వృధా కాకుండా సరిపడా నీటిని వార పద్ధతి ద్వారా విడుదల చేయాలని సూచించారు. అధికారులు రైతులతో సమన్వయంగా చేస్తూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు మాజీ ఎంపీపీ రాజారెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు, గద్వాల టౌన్ సిఐ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధగురు రమణానంద మహర్షి ఆశ్రమంలో సనాతన ధర్మ సహస్ర సూత్రాలు గ్రంధావిష్కరణ కార్యక్రమం

సనాతన ధర్మ సూత్రాలు గంద్రావిష్కరణకు ఉత్తర భారతం నుండి 54 మంది పీఠాధిపతులు

మీడియా టుడే భువనగిరి అక్టోబర్ : 05

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రామేశ్వరంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంను సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ రమణానంద మహర్షి ఆశ్రమంలో సోమవారం రోజు ఉత్తర భారత దేశం నుండి దాదాపు 54 మంది పీఠాధిపతులు పాల్గొని సనాతన ధర్మ సహస్ర సూత్రాలు పుస్తకావిష్కరణలో 54 మంది పీఠాధిపతుల సమక్షంలో సిద్ధగురు రమణానంద మహర్షి కర కమలంలచే భక్తుల జనుల సమక్షంలో పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సనాతన ధర్మ సహస్ర సూత్రాలు పుస్తకావిష్కరణ అనంతరం సిద్ధగురు రమణానంద మహర్షి మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్ప ధర్మమని భారతదేశం సనాతన ధర్మానికి కట్టుబడి సనాతన ధర్మ విలువలను కాపాడుతూ దేశానికి బలమైన శక్తిగా సనాతన ధర్మం ఉండే విధంగా భారతీయులు హిందూ ఈ ధర్మాన్ని తమ వంతు బాధ్యతగా ఆచరిస్తూ ఇతరులకు ఆచరింపజేస్తూ సనాతన ధర్మాన్ని అభివృద్ధి చేయడానికి పాటుపడాలని సనాతన ధర్మం ద్వారా భారత దేశం బలమైన శక్తిగా ఎదిగి ప్రపంచ దేశాలకు సనాతన ధర్మం విలువలను వివరిస్తూ సనాతన ధర్మం వల్ల ఐక్యతతో కూడిన బలం మానవత్వమునకు విలువలతో కూడిన సనాతన ధర్మాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు తమ వంతు బాధ్యతగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన భక్తజనులను కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న పీఠాధిపతులు మాట్లాడుతూ యోగాసనాలు ధ్యానం ద్వారా శరీరం ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఆలస్యలలో స్పష్టత నిగ్రహ శక్తి గ్రహణ శక్తి పెరుగుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు యోగం కేవలం వ్యాయామం మాత్రమే కాదని శరీరం మనసు ఆత్మ మధ్యల సమన్వయం కలిగించే సాధనమని వారు అన్నారు ప్రేమ దయాక్షమా సహనం సత్యం సేవా వంటి మానవీయ విలువలను జీవితంలో ఆచరించాలని పీఠాధిపతులు ఈ సందర్భంగా తెలిపారు కులమత ప్రాంత ఫలితాల ను పక్కనపెట్టి అందరూ భారతీయులమని భావనతో ఐక్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. "యోగంతో మనశ్శాంతి సంస్కృతితో



మానవత్వం ఐక్యతతో బలమైన భారత్" అనే భావనతో ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి దేశ ఔన్నత్యానికి సనాతన ధర్మానికి కట్టుబడి తమ వంతు బాధ్యతగా సనాతన ధర్మాన్ని కాపాడాలని ఈ సందర్భంగా దేశ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పీఠాధిపతులు భక్తజనులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పీఠాధిపతులకు కార్యక్రమ నిర్వహణదారులకు భక్తులకు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

బి.ఎన్. రెడ్డి నగర్ హౌస్ పర్మిషన్ల సమస్య పరిష్కరించాలి

- కాలనీవాసుల సమస్యలపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచన



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5:

చెర్లపల్లి డివిజన్ పరిధిలోని బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న హౌస్ బిల్డింగ్ పర్మిషన్ల సమస్యను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. బి.ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.ఇళ్ల నిర్మాణ అనుమతుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- పారదర్శకంగా పథకం అమలు చేయాలని సూచన



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5:

కాప్రా మండలానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకం అమలు పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండలానికి చెందిన ఎంఆర్ఓ, ఎస్ఏ మతీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్‌లో బీఆర్ఎస్‌కు జోష్.. తిరిగి గులాబీ గూటికి పోలినేని సంపత్‌రావు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

- ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం: సంపత్‌రావు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5:

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బలం చేకూరింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పోలినేని సంపత్‌రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సంపత్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు పోషించిన పాత్రను గుర్తించి వారికి అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, గౌరవం కోసం పార్టీ గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీతో అనుబంధం ఉన్న నాయకులు, ఉద్యమకారులు తిరిగి బీఆర్ఎస్ కుటుంబంలోకి రావడం సంతోషకరమన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, ఉద్యమకారుడికి తగిన గౌరవం ఉంటుందని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియాలో రూ.1.75 కోట్లతో 3 అత్యాధునిక పరిశోధనశాలలు ప్రారంభం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 5



హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన మూడు అత్యాధునిక సౌకర్యాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరాం సోమవారం ప్రారంభించారు. పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ జి. విజయ చరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నిధులు రూ. 1.75 కోట్లతో ఏర్పాటు చేసిన వీటిలో:అడ్వాన్స్‌డ్ సింథసిస్ రీసెర్చ్ ల్యాబ్ (రూ.42 లక్షలు): రసాయన సమ్మేళనాలు, అణు వ్యవస్థల పరిశోధనకు.మాలిక్యులర్ బయాలజీ అండ్ సెల్ కల్చర్ ల్యాబ్ (రూ.52 లక్షలు): కణ ప్రక్రియలు, జన్యు వ్యక్తపరిచే విధానాల అధ్యయనానికి.కృత్రిమ మేధ మరియు డిజిటల్ లెర్నింగ్ సెంటర్ (రూ.81 లక్షలు): 50కి పైగా అత్యాధునిక కంప్యూటర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్లతో కృత్రిమ మేధ, సమాచార విశ్లేషణ శిక్షణ కోసం రూపొందించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, పరిశోధకులు, విద్యార్థులు ఈ కేంద్రాలను 24 గంటలూ అందుబాటులో ఉంచుకుని సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఉపకులపతి ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాదాయ భూములను, ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడాలి



సూర్యాపేట / హుజూర్ నగర్ అక్టోబర్ 05. మీడియా టుడే :

హుజూర్ నగర్ మండలంలోని దేవాలయ భూములను మరియు ప్రభుత్వ ఆస్తులను కబ్జాదారుల నుండి కాపాడాలని, ఇట్టి భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ డే సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కౌలు దారులతో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ కి దరఖాస్తు సమర్పించడం జరిగింది.ఇట్టి దరఖాస్తులో క్రింద తెలిపిన విషయాలు తెలియజేయడం జరిగింది.1. హుజూర్నగర్ రెవెన్యూ పరిధిలోని 509 సర్వేనెంబర్ లో గల దేవాదాయ భూములను ములకలపల్లి సామ్రాజ్యం భర్త అచ్చాలు అనువారు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి శిస్తు కడుతూ 100 సంవత్సరాల నుండి కౌలుదారులుగా ఉన్నారని, సర్వేనెంబర్ 281లో భువనగిరి వెంకటలక్ష్మి నాగావళి అను ఆమె రికార్డులను ఆసరా చేసుకొని పలువురికి రిజిస్ట్రేషన్లు చేసి ఇట్టి దేవాదాయ భూమి పైకి వస్తున్నారని, భువనగిరి వెంకటలక్ష్మి నాగావళి అనువారు 1973 సీలింగ్ యాక్ట్ ప్రకారం ఆ భూములను ఎప్పుడో ప్రభుత్వానికి ఇచ్చేశారని వాటిని అక్రమంగా రిజిస్టర్ విక్రయం ద్వారా పొంది వేరొకరికి రిజిస్ట్రేషన్లు చేశారని , సంబంధిత అధికారులు కూడా ఎటువంటి విచారణ జరపకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని తెలియజేయడం జరిగింది..... అట్టివారు దేవాలయ భూమీ పైకి వచ్చి కౌలు దారులను ఇబ్బందులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేయడం జరిగింది...2. సర్వే నంబర్ 458 లో సాగర్ కాలువకు సేకరించిన భూమిని, భువనగిరి సామ్రాజ్యం అను వారు 9.16 ఎకరముల భూమిని వేరొకరికి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఇట్టి భూమిని భువనగిరి సీతారామమ్మ అనువారు 1973లోనే సీలింగ్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి ఇచ్చేశారని తెలియజేస్తూ వాటికి తగిన ఆధారాలను ఆర్డిఓ గారికి సమర్పించడం జరిగింది.....3. పైన తెలిపినటువంటి సర్వే నెంబర్లలో గల భూములు ప్రోహిబి టెడ్ లిస్టులో ఉన్న గాని మున్సిపల్ కమిషనర్ గారు సరైన విచారణ జరపక్కుంటా చీజ లెటర్ ఇచ్చారని , తగిన ఆధారాలు చూపెడుతూ ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు క్యాన్సిల్ చేయాలని తెలియజేయడం జరిగింది..4. బూరుగడ్డ దేవాలయానికి సంబంధించి 1.10 కుంటల భూమిని నిషేధిత జాబితాలో ఉన్నాగాని సంబంధిత అధికారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి అది వివాదం అవటంతో మళ్లీ నిషేధిత జాబితాలో పెట్టారని అట్టి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. 5. హుజూర్నగర్ రెవెన్యూ పరిధిలో గల 514 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని 1983 లోనే సులభ కాంప్లెక్స్ కి కేటాయించగా అట్టి భూమిని అక్రమంగా కొంతమంది కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేసుకొని వేరొకరికి అమ్ముతున్నారని తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయాలపై తగు చర్యలు తీసుకోవాలని లేనిచో వారం రోజుల్లో భారతీయ జనతా పార్టీ తరఫున నిరాహార దీక్ష మరియు హుజూర్ నగర్ పట్టణ బంద్ చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కుందూరు కోటిరెడ్డి, చిత్తలూరి సోమయ్య, బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, కంటు నాగరాజు, గుండా గోపి, పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, శ్రావణ్, ఆకం శ్రీలత వీరితోపాటు స్థానికులు బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి చెర్లపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

మారుతి ఎంక్లేవ్‌లో రూ.22 లక్షలతో పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన

నాగార్జున నగర్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 5: ఉమ్మడి చెర్లపల్లి డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం చుట్టారు. మారుతి ఎంక్లేవ్‌లో స్థానిక ప్రజల సౌకర్యార్థం రూ. 22 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు, వృద్ధులు, స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా పార్క్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం నాగార్జున నగర్‌లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. తమ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో 7వ బ్రాంచ్ ప్రారంభం

- నటి శ్యామల చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్



మీడియా టుడే, బోడుప్పల్: బోడుప్పల్‌లో స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో 7వ బ్రాంచ్‌ను వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, నటి శ్యామల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.స్టూడియో యజమానులు మహమ్మద్ జావీద్, రాచమళ్ల బాలుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్), స్టూడియో సిబ్బంది, స్థానిక ప్రముఖులు, యువత తదితరులు పాల్గొన్నారు.


ఆవులను అక్రమంగా తరలిస్తున్న కంటైనర్‌ను పట్టుకున్న పోలీసులు 31 ఆవులను గోశాలకు తరలింపు



మంథని, అక్టోబర్ 05 (మీడియా టుడే) :
భూపాలపల్లి జయశంకర్ జిల్లా మహ ముత్తారం మండలం బోర్లగూడెం, రెడ్డిపల్లి ప్రాంతాల నుంచి ఆవులను సేకరించి హైదరాబాద్‌లోని స్లాటర్‌హౌస్‌కు తరలిస్తున్నారన్న సమాచారంతో మంథని పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించి కంటైనర్‌ను స్వాధీనపరుచుకున్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం నుంచి మంథని మీదుగా ఓ కంటైనర్ లో అక్రమంగా 31 ఆవులను తరలిస్తున్న ఆ ఆవులను పట్టుకొని పోలీసులు మంథని మండలం బట్టుపల్లి గ్రామంలోని కపిల గోశాలకు తరలించారు. కొన్ని ఆవులు నీరసంగా ఉండటంతో వాటికి గోశాల నిర్వాహకులు సంరక్షణ అందిస్తున్నారు. ఎస్ఐలు సందీప్‌కుమార్, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది అన్వేష్, అనిల్, శ్రీకాంత్, శంకర్ తదితరులు ఈ చర్యలో పాల్గొన్నారు.బట్టుపల్లి సర్పంచ్ భూగొండ రవి, గోశాల నిర్వాహకులు గొట్టం రాజు, సమ్మన్న తిరుపతి తదితరులు ఆవుల సంరక్షణను పర్యవేక్షిస్తున్నారు. ఆవులను సురక్షితంగా కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు

ఉచిత చెస్ట్ సర్వే క్యాంప్ కు విశేష స్పందన

మంథని ,అక్టోబర్ 05 (మీడియా టుడే):



మంథని మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో సోమవారం ఉచిత చెస్ట్ సర్వే క్యాంపు నిర్వహించారు. తమ్మిచేరు కట్ట పిల్లల పార్క్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈ క్యాంపుకు విశేష స్పందన లభించినట్లు కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల్ లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన క్యాంపులో విశేష సంఖ్యల ప్రజల చెస్ట్ ఎక్స్రే టెస్టులు చేయించుకున్నారని వాడు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులునిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ క్యాంపు 110 మంది టెస్టులుచేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధురి, ఎం ఎల్ హెచ్ పి లు ఆర్ శ్రావణి, జి అనూష, హెల్త్ అసిస్టెంట్ లు దామోదర్, స్వామి, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, ఏఎన్ఎంలు డి రమ, ఆర్ సంధ్య, వి అనురాధ, పి రేవతి, ఏ స్వరూప రాణి, బి రాధ, ఏ ఏ ఎం పి హెచ్ సి గద్దలపల్లి ను పాల్గొన్నారు.

డిసిసిబి నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (ఎన్డిసిసిబి) నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రభుత్వ స్థలాలు కేటాయించండి

ఇస్నాపూర్ నూతన పోలీస్ స్టేషన్‌కు 2 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి..

కొల్లూరులో స్థానిక అవసరాలకే మిగులు భూమి వినియోగించాలని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 5 :
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం సంగారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, రియల్ ఎస్టేట్ అభివృద్ధి నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఘనాపూర్, ఈదుల నాగులపల్లి, కర్దనూరు చౌరస్తా, వెలిమల తండా ప్రాంతాల్లో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కోరారు. స్థలాలు అందుబాటులోకి వస్తే విద్యుత్ శాఖ తరఫున పరిపాలనా అనుమతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఇస్నాపూర్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరైన నేపథ్యంలో శాశ్వత భవన నిర్మాణానికి సర్వే నంబర్ 496లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలో స్థలం కేటాయించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం కేటాయించిన భూమిని స్థానిక ప్రజల అవసరాలకు వినియోగించాలని ఎమ్మెల్యే కోరారు. సర్వే నంబర్ 203లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన 145 ఎకరాల్లో సుమారు 25 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉన్నట్లు పేర్కొంటూ, ఆ భూమిని ఇతర అవసరాలకు కేటాయించే బదులు స్థానిక ప్రజల అవసరాలకు ఉపయోగించాలని కోరారు. ముఖ్యంగా కొల్లూరులో మోడల్ మార్కెట్ ఏర్పాటు, హిందూ--ముస్లిం--క్రైస్తవ స్మశాన వాటికలకు స్థలాల కేటాయింపు వంటి ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూమిని వినియోగించాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల సమస్యలను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన జర్నలిస్టులకు స్థలాల కేటాయింపుపై కూడా సానుకూలంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: కలెక్టర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రస్తావించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

డిపిఆర్ఓ నిర్లక్ష్యం పై కలెక్టర్ కు జర్నలిస్టుల వినతి

-అప్లికేషన్ చేసుకున్న జర్నలిస్ట్ లకు తక్షణమే అక్రిడి టేషన్ కార్డులు ఇవ్వాలి.

-టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్న - రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్



మహబూబ్ నగర్. 05అక్టోబర్. (మీడియా ప్రతినిధి):-
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిపి ఆర్వో అక్రిడిటేషన్ కార్డులు అందరికి ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మహబూబ్ నగర్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా కు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ను గ్రీవెన్స్ లో కలిసి అక్రిడేషన్ కార్డుల ఆలస్యం, డి పి ఆర్ ఓ శ్రీనివాస్ నిర్లక్ష్య వైఖరిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్, పసుపుల శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ కు డిపి ఆర్వో జర్నలిస్ట్ ల పట్ల నిర్లక్ష్యం, అక్రిడిటేషన్ లు అందరికీ ఇవ్వకుండా కాలయాపన ఉండటం లాంటి పలు విషయాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ డి పి ఆర్ ఓ అక్రిటిటేషన్ కమిటీ కమిటీ కాలయాపన వల్ల జర్నలిస్టు లకు ఇబ్బందులు నెలకొన్నాయని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులతో హెల్త్ కార్డులు కూడా రాకపోగా ఆరోగ్య సమస్య లు తలెత్తి కుటుంబాలు కూడా సమస్యలతో ఉన్నాయని తెలిపారు. గతంలో సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితులు తలేకుండా అందరికీ ఒకేసారి అక్రిడి టేషన్ కార్డులు పంపిణీ చేసేవారని, తాను కూడా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ పని చేశానని అందరికీ ఇచ్చినట్లు వెల్లడించారు. వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమేఅక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్య నిర్వహక అధ్యక్షులు గండీటి గండీటి నరసింహులు, జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్ లు ధర్నానుద్దేశించి మాట్లాడారు. సమాజం లో ప్రజల వైపు ఇటు ప్రజా ప్రతినిధుల వార్తలు రాసే వాళ్ల హక్కు అక్రిడిటేషన్ అని అలాంటిది నిర్లక్ష్యం చేసేవిధంగా ఇవ్వకుండా కొర్రిలు ల పేరుతో నిలిపివేయటం ఏమాత్రం సమంజసం కాదని హితవు పలికారు. జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహ , జిల్లా నాయకులు వేణుగోపాల్,ఆనందం , పద్మనాభరావు, రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు , ఎం వి రమణ, జగదీష్, రవీందర్ గౌడ్ లు, అధిక సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు.
డి.పి.ఆర్.ఓ. డౌన్ డౌన్.. డి. పి. ఆర్. ఓ. జర్నలిస్ట్ ల పట్ల ఉదయం జిల్లా కలెక్టరేట్ ముందు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గేట్ ముందు ధర్నా లో జర్నలిస్ట్ లు డీపీఆర్వో కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

పాత బస్తీలో చారిత్రక బావికి ప్రాణం పోస్తున్న హైడ్రా

నిజాంలు నీళ్లు తాగిన బావి పునరుద్ధరణకు శ్రీకారం -బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు చెంత ఊట బావి పునరుద్ధరణ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 05:
చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన హైదరాబాద్‌లో ఏ ప్రాంతానికి వెళ్లినా చారిత్రక నేపథ్యం ఉంటుంది. ఇక పాత బస్తీ గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. అడుగడుగునా చారిత్రక సాక్ష్యాలు ఎన్నో.. అదే కోవకు వస్తుంది శివరాంపల్లిలోని బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు. ఈ చెరువుకు 356 ఏళ్ల చరిత్ర ఉంటే.. ఆ చెరువు కింది భాగంలో 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఇప్పటికే చెరువును పునరుద్ధరించి పాతబస్తీకి మణిహారంగా అందించిన హైడ్రా ఇప్పుడు ఆ చెరువు కింద ఉన్న ఊట బావికి కూడా జీవం పోయాలని నిర్ణయించింది. 1.50 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చారిత్రక బౌలి పునరుద్ధరణను వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాలను సమన్వయం చేసే కార్యక్రమంగా హైడ్రా భావించింది. నిర్లక్ష్యానికి గురైన చారిత్రక ఆస్తిని తిరిగి ప్రజలకు అందివ్వడం.. పర్యావరణానికి ఉపయోగపడేలా చూడడమే ఈ బావి పునరుద్ధరణ ముఖ్య ఉద్దేశం. నగర చారిత్రక జల నిర్వహణ పద్ధతులను పౌరులు, విద్యార్థులు, భవిష్యత్ తరాలు తెలుసుకుని, అర్థం చేసుకునే అవకాశాన్ని హైడ్రా కల్పిస్తోంది. ఇటీవలే పనులు మొదలయ్యాయి. రెండు మూడు నెలల్లో ఈ పనులు పూర్తయి.. ఊటబావిలోకి పుష్కలంగా నీరు రానుంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును మార్చి నెల 8వ తేదీన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అప్పుడే ఈ చెరువుకు ఆనుకుని ఉన్న చారిత్రక బావి విషయాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెనువెంటనే అభివృద్ధికి అడుగులు పడ్డాయి. చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ సంస్థనే ఇప్పుడు చెరువు కింద ఉన్న చారిత్రక బావి పునర్నిర్మాణాన్ని కూడా చేపట్టింది. నిజాంల కాలంలో పాలకులకు ఔషధ గుణాలున్న తాగునీరందించిన చెరువుతో పాటు కిందన ఉన్న ఊట బావి కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా చరిత్రను తవ్వితీసిన విషయం అందరికీ విధితమే. 100 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ చెరువు కబ్జాలకు గురైంది. చివరకు 4 ఎకరాలకు పరిమితమైంది. హెచ్ ఎం డీ ఏ లెక్కల ప్రకారం 17 ఎకరాలు కగా ఆ మేరకు ఆక్రమణలను తొలగించి చెరువుకు హైడ్రా జీవం పోసింది. మట్టితో నింపేసి లే ఔట్‌గా మార్చిన తరుణంలో.. కబ్జాలను తొలగించి చెరువును తవ్వి తీసింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇప్పుడు ఊట బావిని కూడా పునరుద్ధరిస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టి, ఒండ్రుమట్టి (స్లష్), దట్టమైన పిచ్చి మొక్కలతో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కోల్పోయిన ఊట బావిని తవ్వి చరిత్రకు జీవం పోస్తోంది హైడ్రా.

చరిత్రం ఎంతో ఘనం.. హైడ్రాతో భావి తరాలకది సజీవం

చారిత్రక నగరంలో ఎన్నో పురాతన బావిలున్నాయి. ఒక్కో బావిది ఒక్కో చరిత్ర అయితే బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న బావికి కూడా చాలా పేరుంది. ఈ ఊట బావిలో నీరు ఔషధ గుణాలుండేవని.. నిజాం పాలకులు ఆ నీటినే తాగేవారని చెబుతుంటారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా సరస్సు కేవలం ఒక జలవనరు మాత్రమే కాదు.. నగర ప్రజల వారసత్వ సంపద. మూడవ నిజాం సికందర్ జా పాలనా కాలంలో.. సుమారు 1770 ప్రాంతంలో ఈ సరస్సును నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఆ కాలంలో ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరుమీదుగా ఈ సరస్సుకు పేరు వచ్చినట్లు చారిత్రక సమాచారం. దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సరస్సు కట్ట, పరిసరాల్లోని ఔషధ మొక్కల ద్వారా నీరు సహజంగా వడపోతకు గురై బౌలిలోకి చేరేదని, అక్కడి నీరు స్వచ్ఛతతో పాటు ఔషధ గుణాలకు కూడా విలువైనదిగా భావించేవారని చెబుతారు. ఔషధ గుణాలున్న ఈ నీటిని ఎడ్ల బండ్ల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలించేవారని, చివరకు లండన్ వరకు కూడా ఈ నీటికి సంబంధించిన ప్రయాణం జరిగినట్లు కథనాలు ఉన్నాయి. చెరువులో ఔషధ గుణాలున్న చెట్ల కొమ్మలు, బెరడలు, పూలు వేసి.. ఉంచడం. చెరువు కింద ఉన్న ఊట బావిలోకి వచ్చిన ఆ నీటిలో ఔషధ గుణాలుండేవని చరిత్ర చెబుతోంది. బుమ్ - రుక్న్-ఉద్-దౌలా చెరువు, ఔషధ మొక్కలు, పురాతన బౌలి.. ఇవన్నీ కలిసి హైదరాబాద్‌లో నీటి సంరక్షణ, సహజ వడపోత, ప్రకృతి ఆధారిత వైద్య విధానాలపై ఉన్న సంప్రదాయ జ్ఞానానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తాయి. బుమ్-రుక్న్-ఉద్-దౌలా వారసత్వాన్ని పరిరక్షించడం అంటే కేవలం ఒక సరస్సును కాపాడటమే కాదు.. నీరు, ప్రకృతి, వైద్యం, నిజాం రాజవంశ చరిత్రతో ముడిపడిన శతాబ్దాల నాటి వారసత్వాన్ని పరిరక్షించడంగా హైడ్రా బావిస్తోంది.

అంగన్ మిలన్ సేవాలో భాగంగా అంగన్వాడీ, ఆశవర్కర్లను సన్మానం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన అంగన్ మిలన్ సేవాలో భాగంగా ఆత్మకూర్ లింగరాజుపల్లి తుక్కాపురం కూరెళ్ళ పుల్లాయగూడెం రాఘవపురం ఖ్రాయిపల్లి మొదవాయిగూడెం రహీంఖాన్ పేట అంగన్వాడి కేంద్రాలను సందర్శించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చామకూరి చిత్రలేఖ పాల్గొని అంగన్వాడి పిల్లలకు పోషకాహారం అందే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి మరియు ఆశా వర్కర్లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు ఆంబోజు అంజయ్య ఓబీసీ మండల పార్టీ అధ్యక్షులు సూదగాని శ్రీహరి భూత అధ్యక్షులు మెట్టు కృష్ణారెడ్డి రాగటి సురేష్ బబ్బూరి వీరస్వామి బీజేవైఎం నాయకులు ఆ భాష మైన లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

నిధులు ఉన్న పనులు జరగడం లేదు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్న కాంట్రాక్టర్ అలసత్వంతో అధికారుల నిర్లక్ష్యంతో పనులు జరగడం లేదని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి అన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని 5వ, 6వ వార్డుల్లో కేంద్ర ప్రభుత్వము చెరువు మరమ్మతులకి... చెరువులో మురుగు నీరు కలవకుండా చేసే పనులకు మూడు కోట్ల 14లక్షల నిధులు కేటాయించగా కాంట్రాక్టర్లు పనులు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. పనులు తొందరగా పూర్తి చేయాలని నాలుగు నెలల క్రితం డిఈ, ఏఈ పర్యవేక్షించి కాంట్రాక్టర్ కు తెలిపిన ఇప్పటికి పనులు జరుగక పోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని అన్నారు. వెంటనే చైర్మన్, కమిషనర్ స్పందించి కాలువ నిర్మాణాలు వెంటనే చేపట్టే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, కునారపు మానస, వేముల మౌనిక, పుర్రె శ్రీధర్, నాయకులు సురేష్, భూమేష్, రాము, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ పాక్స్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని విద్య వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని... సూతన పాలకవర్గం మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌతమి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు అడమాల కొండల్ రెడ్డి, పల్లి ఎల్లయ్య, దావనపల్లి నర్సయ్య, లోకిని రాజేందర్, దూలూరి సుజాత, దాసారపు వేణు రావు, మహమ్మద్ రాయబోసు, ఆకుల రాజేశం, ఎవుసం నర్సయ్య, షేరి బాలయ్య, ఎనుగుల మల్లేశం, మంగళారం వరమ్మ, సిఈఓ ఉపేందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్, ముఖీద్, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని ధర్మాజీపేట, కొత్తపేట, ఆలూరు, రాజనగర్, అయోధ్య గ్రామాలలో అనారోగ్యంతో ఉన్న వారిని... ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, స్వామి, బర్కం మల్లేష్, గోపి రాజారెడ్డి, షకీర్, రాంరెడ్డి, మహేష్, నాయకులు తదితరులున్నారు.


విద్యుత్ కంచెకు వ్యక్తి బలి

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

విద్యుత్ కంచెకు వ్యక్తి బలి అయిన సంఘటన రాయికల్ మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని దావనపల్లి గొండు గూడెంకు చెందిన మెస్రం జంగు (41)....తిరుపతి, రాజేష్ లతో కలిసి ఆదివారం సాయంత్రము గ్రామ శివారులోని అడవిలో వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ స్తంభం నుండి జే వైరు సహాయంతో అక్రమంగా కరెంటు తీసుకొని కంచె ఏర్పాటు చేశారు. అట్టి కంచె వైరు ప్రమాదవశాత్తు ఇస్రుకు తాకడంతో విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. మృతుని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

మున్సిపల్ ట్రాక్టర్ వెనుక భాగాన్ని బైక్ ఢీకొట్టి ఇద్దరు యువకులు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు


పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ పట్టణంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని హనుమకొండ రోడ్డులో హుస్నాబాద్ మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ ట్రాక్టర్ చెత్తను సేకరిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన బైక్ ట్రాక్టర్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన దద్దునూరి శ్రీకాంత్, బైరి నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు దద్దులూరి శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, ఎస్సై లక్ష్మారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు5/మీడియా టుడే:



జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్ల రమేష్ ఆధ్వర్యంలో ఆత్మకురు(ఎం)మండల కేంద్రంలో అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకట్ ఆత్మకూరు మండల అధ్యక్షులు కూరెళ్ళ మచ్చగిరి యువసేన మండల అధ్యక్షులు ఉప్పల నరసయ్య కొంగరి రామచంద్రయ్యకొమ్ము సురేష్ ఉప్పల నాగరాజ్ నార్కట్పల్లి సోమయ్య కొమ్ము కుమార్ నార్కట్పల్లి రవి కూరెళ్ల ఉప్పలయ్య నార్కట్పల్లి రాము జోగు కొండయ్య బాకీశ్రీధర్ కదిరే నవీన్ తుమ్మల గూడెం సాయి కూరెల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బోధన్‌లో సెప్టెంబర్ 29న ప్రారంభమైన సైకిల్ యాత్ర సోమవారం రాయికల్ మండలంలో ముగిసింది. ఈ సందర్భంగా రాయికల్ బస్టాండ్ లో మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని... రైతు భరోసా నిధులు, రైతు రుణమాఫీ, అర్హులైన రైతులందరికీ వెంటనే అందించాలని...రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని.. .పంట నష్టపరిహారం వెంటనే అందించాలని..

.రైతు బీమా, రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి, రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, ఆకుల మహేష్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి, ఓబీసీ అధ్యక్షులు


అన్నవేని వేణు, ప్రజాప్రతినిధులు,

నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 18 వినతులు

-బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని-డ్రైనేజీ, రోడ్డు మరమ్మత్తులు చేయాలని





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 5:

రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి 18 వినతులు వచ్చినట్లు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. పట్టణంలోని ఒకటవ, రెండవ వార్డులకు చెందిన మహిళలు జన్మయ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని...మూడు కిలోమీటర్లకు పైగా దూరం ఉన్న పెద్ద చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేయడం ఇబ్బందిగా మారిన దృష్యా జన్మయ చెరువు వద్ద రెండవ బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని నాల్గవ వార్డు కొండపోచమ్మ కాలనీలో డ్రైనేజీని కొంతమంది మట్టి పోసి పూడ్చివేయడంతో మురికి నీరు బయటకు వెళ్ళలేక దోమలు పెరిగిపోయి మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడుతున్నామని... పలుమార్లు అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని...ఇకనైనా సమస్య పరిష్కరించకుంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కమిషనర్ మనోహర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు

పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

-మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట- రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా సాగాలి

-ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్. అక్టోబర్ 6 (మీడియా టుడే);-

సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హన్వాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, పరిష్కార దిశగా పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సీసీ రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పైసాను వృథా కాకుండా సద్వినియోగం చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల ప్రగతిలో ప్రజా భాగస్వామ్యం కీలకమని అన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఆ తర్వాత కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశంలోనే ఆదర్శవంతంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోందని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి పల్లెనూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఎంపిడిఓ శ్రీమతి యశోద, తహసీల్దార్ కిష్ట్యానాయక్ వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

బాలవికాస వాటర్ ప్లాంట్ కామారెడ్డి సమైక్య జోనల్ సమావేశం

ముఖ్యఅతిథిగా బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడమ్ లింగమూర్తి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం కామారెడ్డి లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 145 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్టు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు.ఈ సమావేశంలోజోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి లక్ష్మీనారాయణ సిద్దిరాములు ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్, , డైరెక్టర్లు, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

డిపిఆర్ఓ నిర్లక్ష్యం పై కలెక్టర్ కు జర్నలిస్టుల వినతి

-అఫ్లికేషన్ చేసుకున్న జర్నలిస్ట్ లకు తక్షణమే అక్రిడి టేషన్ కార్డులు ఇవ్వాలి.

-టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్న --రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్



మహబూబ్ నగర్. 05అక్టోబర్. (మీడియా ప్రతినిధి):-

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిపి ఆర్వో అక్రిడిటేషన్ కార్డులు అందరికి ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మహబూబ్ నగర్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా కు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ను గ్రీవెన్స్ లో కలిసి అక్రిడేషన్ కార్డుల ఆలస్యం, డి పి ఆర్ ఓ శ్రీనివాస్ నిర్లక్ష వైఖరిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్, పసుపుల శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ కు డిపి ఆర్వో జర్నలిస్ట్ ల పట్ల నిర్లక్ష్యం, అక్రిడిటేషన్ లు అందరికీ ఇవ్వకుండా కాలయాపన ఉండటం లాంటి పలు విషయాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ డి పి ఆర్ ఓ అక్రిడిటేషన్ కమిటీ కమిటీ కాలయాపన వల్ల జర్నలిస్టు లకు ఇబ్బందులు నెలకొన్నాయని అన్నారు. అక్రిడీటేషన్ కార్డులతో హెల్త్ కార్డులు కూడా రాకపోగా ఆరోగ్య సమస్య లు తలెత్తి కుటుంబాలు కూడా సమస్యలతో ఉన్నాయని తెలిపారు. గతంలో సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితులు తలేకుండా అందరికీ ఒకేసారి అక్రిడి టేషన్ కార్డులు పంపిణీ చేసేవారని, తాను కూడా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ పని చేశానని అందరికీ ఇచ్చినట్లు వెల్లడించారు. వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమేఅక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్య నిర్వహక అధ్యక్షులు గండీటి గండీటి నరసింహులు, జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్ లు ధర్నానుద్దేశించి మాట్లాడారు. సమాజం లో ప్రజల వైపు ఇటు ప్రజా ప్రతినిధుల వార్తలు రాసే వాళ్ల హక్కు అక్రిడిటేషన్ అని అలాంటిది నిర్లక్ష్యం చేసేవిధంగా ఇవ్వకుండా కొర్రిలు ల పేరుతో నిలిపివేయటం ఏమాత్రం సమంజసం కాదని హితవు పలికారు. జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహ , జిల్లా నాయకులు వేణుగోపాల్,ఆనందం , పద్మనాభరావు, రమాదేవి, సీనియర్ జర్నలిస్టులు , ఎం వి రమణ, జగదీష్, రవీందర్ గౌడ్ లు, అధిక సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు. డి.పి.ఆర్.ఓ. డౌన్ డౌన్.. డి. పి. ఆర్. ఓ. జర్నలిస్ట్ ల పట్ల నిర్లక్ష్యం వైఖరి నశించాలి.ఉదయం జిల్లా కలెక్టరేట్ ముందు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గేట్ ముందు ధర్నా లో జర్నలిస్ట్ లు డీపీఆర్వో కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎం. ఆర్. పి. ఎస్. రాష్ట్రఅధ్యక్షులు మల్లే పోగు శ్రీనివాస్ తమ సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జర్నలిస్టుల. సమస్యలు డిపిఆర్ వో తక్షణమే పరిష్కరించాలని తెలిపారు.